Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి : 4 సంచిక : 151
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

బుధవారం, 06, డిసెంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri


## మిగ్‌జాన్ తుఫాన్ ప్రభావం



3లో..

## నామినేటెడ్ పదవులకు కొనసాగుతున్న రాజీనామాలు

**చింతా ప్రభాకర్, రావుల శ్రీధర్ రెడ్డిలు రాజీనామా**



**హైదరాబాద్,డిసెబర్5 :** తెలంగాణలో నామినేటెడ్ పదవులకు రాజీనామాలు కొనసాగుతున్నాయి. తాజాగా రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి మంగళవారం చింతా ప్రభాకర్ రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపారు. మొన్నటి ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా చింతా ప్రభాకర్ గెలుపొందారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు కార్పొరేషన్ల చైర్మన్లు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర విద్యా, సంక్షేమం మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవికి రావుల శ్రీధర్ రెడ్డి రాజీనామా చేశారు. మంగళవారం తన రాజీనామా లేఖను చీఫ్ సెక్రటరీ శాంతికుమారికి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 21 నెలలు పాటు టీఎస్ఈడబ్ల్యూఐడీసీ సంస్థ ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండేళ్లలో రాష్ట్రంలో అనేక విద్యాలయాలు, సంక్షేమ భవనాల నిర్మాణాలను భవిష్యత్ తరాలకు అందించడంలో సంస్థ ద్వారా చేసిన కృషి ఒక మంచి అనుభూతిని మిగిల్చిందన్నారు. అలాగే పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అన్ని సదుపాయాల నడుమ అందించాలనే సంకల్పంతో పుట్టిన కేసీఆర్ మానసపుత్రిక మన ఊరు -మన బడి కార్యక్రమంలో భాగంగా వాటి పనుల పర్యవేక్షణ కోసం జిల్లాల పర్యటనలో జిల్లా స్థాయి

మిగతా 3లో..

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్

# మలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి

- కాంగ్రెస్ విజయంలో రేవంత్ కీలక భూమిక
- కాంగ్రెస్ ప్రకటనతో ప్రమాణానికి ఏర్పాట్లు



**హైదరాబాద్,డిసెంబర్5 :** తెలంగాణ కొత్త ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. సీఎం పదవికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది. తెలంగాణ ఏర్పడ్డ తరవాత తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ దాదాపు పదేళ్లు పాలించారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో మలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేయబోతున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయబోతున్నారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే నివాసంలో పార్టీ అగ్రనేతలతో జరిగిన భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ పరిణామాలు, సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలు చెప్పిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న అధిష్ఠానం రేవంత్‌ను సీఎల్పీ నేతగా ఎంపిక చేసినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ దిల్లీలో ప్రకటించారు. డిసెంబర్ 7న ఆయన ప్రమాణస్వీకారం చేస్తారని కూడా చెప్పారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని జోరుగా ప్రచారం జరిగినప్పటికీ, కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో ఇప్పటివరకు ప్రతిష్టంభన కొనసాగుతూ వచ్చింది. గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్‌లో సమావేశమైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా సీఎల్పీ ఎంపిక నిర్ణయాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు అప్పగిస్తూ సోమవారం ఏక వాక్య తీర్మానం చేశారు. దీన్ని భట్టి విక్రమార్క, సీతక్కతోపాటు పలువురు ఎమ్మెల్యేలు బలపరిచారు. సీఎల్పీ తీర్మానాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అధిష్ఠానానికి చేరవేశారు. దీనిపై మంగళవారం సుదీర్ఘంగా చర్చించిన అగ్రనేతలు రేవంత్‌ను సీఎంగా ఎంపిక చేశారు. మంత్రివర్గంపై ఇంకా స్పష్టత



రావాల్సి ఉంది. దీనిపై చర్చించేందుకు రేవంత్‌ను కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీకి రావాలని సూచించింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. అంచెలంచెలుగా రాజకీయంగా ఎదిగిన రేవంత్ రెడ్డి అనతికాలంలోనే సిఎం కాబోతున్నారు. తక్కువ కాలంలో రాజకీయంగా అనూహ్యంగా దూసుకుని వచ్చి..తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించబోతున్నారు. అనుముల రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో 1968 నవంబరు 8న జన్మించారు. తల్లిదండ్రులు నర్సింహారెడ్డి, రాంచంద్రమ్మ.

మిగతా 3లో..

## దూకుడు స్వభావంతో దూసుకు వచ్చిన రేవంత్



- రాజకీయాల్లో అనూహ్యంగా ఎదిగిన నేత
- కాంగ్రెస్‌లో చేరి అనతి కాలంలోనే పిసిసి చీఫ్
- కెసిఆర్ ప్రభుత్వాన్ని ఎండగట్టడంతో ప్రజాదరణ

**హైదరాబాద్,డిసెంబర్5 :** ప్రత్యర్థులకు చుక్కలు చూపించే నాయకుడిగా పేరు గడించారు.. ప్రజల నాడి పట్టి వారిలో చైతన్యం నింపే నేతగా రాజకీయాల్లో రాటు తేలారు. 20 ఏళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రజా సమస్యలే ధ్యేయంగా అలుపెరగని పోరాటం చేసిన నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా ఆనాటి సిఎం కెసిఆర్‌ను ఎండగట్టడంతో పదునైన భాషతో విమర్శలు గుప్పించేవారు. కెసిఆర్‌ను ఆయన భాషలోనే ఎదుర్కొన్నారు. ఈ అంశాలే ఆయన్ని జాతీయ పార్టీకి రాష్ట్ర బాధ్యతలు చేపట్టేలా చేసింది. ఇప్పుడు ఏకంగా సీఎం రేసులోకి రావడంతో తెలంగాణ ప్రజల చూపంతా ఆ నేతపైనే నెలకొంది..పెయింటర్ నుంచి యువ నాయకుడిగా ఎదిగి.. సీఎం కేసీఆర్‌ను ఢీ కొట్టి తన రాజకీయ ప్రయాణానికి సుస్థిర బాటలు వేసుకున్న రేవంత్ దూకుడు రాజకీయాలను ఔపోసన పట్టారు. రేవంత్ రెడ్డికి తొలుత ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు. ఆయన కింది

మిగతా 3లో..

## కోర్టు ఆవరణలో వ్యక్తి ఆత్మహత్యా యత్నం

### అడ్డుకున్న పోలీసులు

**పెద్దపల్లి,డిసెబర్5 :** కోర్టు ఆవరణలో పెట్రోల్ పోసుకుని వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్సిఫ్ కోర్ట్ కాంప్లెక్స్‌లో ఈ ఘటన జరిగింది. మంగళవారం మేకల పోశం అలియాస్ గ్యాస్ పోశం ఒంటి పై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యా యత్యానికి పాల్పడ్డాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. రాజీవ్ నగర్‌కు చెందిన పోశం, అదే కాలనికి చెందిన మహేష్‌కు గత కొంత కాలంగా పాత కక్షలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈ నెల 3 న మహేష్, పోశంకు గొడవ జరిగింది. దీంతో మహేష్ ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. అయితే మంగళవారం మున్సిఫ్ కోర్టు ఆవరణలోకి వచ్చిన పోశం తన వెంట ప్లాస్టిక్ బాటిల్‌లో తెచ్చుకున్న పెట్రోల్‌ను తన ఒంటి పై పోసుకున్నాడు. నాకు న్యాయం కావాలి. ఐ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలిస్తూ జేబులో ఉన్న అగ్గిపెట్టెను తీసే ప్రయత్నం చేయగా అక్కడే విధులు నిర్వహిస్తున్న ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ కోర్ట్ కానిస్టేబుల్ పురుషోత్తం, వన్ టౌన్ కోర్ట్ కానిస్టేబుల్ అభి, కోర్ట్ హోమ్ గార్డు నాగేశ్వర్ రావు సమయస్ఫూర్తితో వ్యవహరించి పోశంను కాపాడారు. వెంటనే అక్కడే ఉన్న న్యాయవాదులు, పోలీసులు హుటాహుటిన ప్రైవేట్ దవాఖానకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# కాంగ్రెస్ సిఎం అభ్యర్థి రేవంత్‌రెడ్డి



- సిఎల్‌పి నేతగా రేవంత్ పేరు ఖరారు చేసిన కాంగ్రెస్
- 7న సిఎంగా రేవంత్ ప్రమాణస్వీకారం
- మీడియా సమావేశంలో ప్రకటించిన కెసి వేణుగోపాల్
- ఉదయం నుంచి సిఎం పదవిపై వరుస భేటీలు..చర్చలు
- ఖర్గే, వేణుగోపాల్‌లతోతో డికె శివకుమార్ భేటీ
- కెసి వేణుగోపాల్‌లో ఉత్తమ్, భట్టిల చర్చ
- హైకమాండ్ పిలుపుతో హుటాహుటిన ఢిల్లీకి రేవంత్

**న్యూఢిల్లీ,డిసెబర్5 :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సీఎం అభ్యర్థిగా పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేసింది. సిఎల్‌పి నేతగా రేవంత్ పేరును కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ ప్రకటించారు. 7వ తేదీన రేవంత్ సిఎంగా ప్రమాణం చేస్తారని ప్రకటించారు. సిఎల్‌పి నేతగా రేవంత్‌ను ఎన్నుకున్నామని, అధిష్టానానికి అందిన నివేదకల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. సిఎల్‌పీ తీర్మానం మేరకు నిర్ణయించామని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో రేవంత్ బాగా పనిచేశారని, కాంగ్రెస్ గెలుపునకు దోహదపడ్డారని అన్నారు. రేవంత్ ఓ డైనమిక్ లీడర్ అంటూ వేణుగోపాల్ తెలిపారు. ఢిల్లీలో మీడియా సమావేశంలో మాణజగం ఠాక్రే, డికె శివకుమార్ పాల్గొన్నారు. మంతరివర్గ కూర్పు తదితర విషయాలను రేపు ప్రకటిస్తామని అన్నారు. మరోవైపు అధిష్ఠానం పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాసేపటి క్రితమే గచ్చిబౌలిలోని హోటల్ ఎల్లా నుంచి ఢిల్లీకి బయలు దేరి వెళ్లారు. అధిష్ఠానం నుంచి సీఎం పదవీపై స్పష్టమైన హామీ రావడంతోనే రేవంత్ ఢిల్లీ బయలు దేరి వెళ్లినట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి అధికారం కైవసం చేసుకుంది. రేవంత్ ఢిల్లీ వెళ్లడంతో మంత్రివర్గ ఊహగానాలకు తెరపడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇకపోతే సిఎం ఎంపిక, మంత్రివర్గ కూర్పుపై కాంగ్రెస్ కరసత్తు చేసింది. ఖర్గే నివాసంలో చర్చలు జరిగాయి. కెసి వేణుగోపాలు చర్చించారు. దీనిపై ఓనిర్ణయం తీసుకున్నారని సమాచారం. ముఖ్యమంత్రి పదవికి పలువురు కీలక నేతలు పోటీపడ్డారు. సోమవారమే కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రచారం జరిగింది. ఢిల్లీ వేదికగా మంగళవారం ఉదయం నుంచి వరుస భేటీలు సాగుతున్నాయి. మల్లికార్జున ఖర్గేతో రాహుల్ భేటీ అయ్యారు. తరవాత డికె శివకుమార్ కూడా భేటీ అయ్యారు. మరోవైపు కాంగ్రెస్ నేతలు కొందరు ఢిల్లీకి చేరుకున్నారు. ఈ క్రమంలో సిఎం ఎవరన్నది ప్రకటించాల్సి ఉంది.

మిగతా 3లో..

## ప్రజానాడి





# బాపట్ల వద్ద తీరం దాటిని మిచాంగ్

- తుఫాన్ ధాటికి నేలకొరిగిన చెట్లు
- కూలిన కరెంట్ స్తంభాలు..పలుచోట్ల విద్యుత్ అంతరాయం
- కొట్టుకు పోయిన గుడిసెలు..నీటమునిగిన పంటలు
- తీరప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు
- వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

## మిచౌంగ్ తుఫాన్ ప్రభావం

- పలు జిల్లాల్లో భారీ వర్షాలకు ఛాన్స్
- అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరిక

**హైదరాబాద్,డిసెంబర్5 :** మిచౌంగ్ తుఫాను తీరం దాటి ముంచుకొస్తున్న తరుణంలో.. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలంగాణకు హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా.. మంగళ, బుధవారాల్లో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడే వీలుందని.. జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, జనగామ, నల్గొండ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని వెల్లడించింది. నేపథ్యంలోనే.. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రెండు జిల్లాలకు ఒక్కోటి చొప్పున ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని పంపాలని పేర్కొంది. మంగళ, బుధవారాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. అధికార



యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. భద్రాద్రి, ములుగు జిల్లాలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నాం. ఇప్పటికే నిండిన చెరువులకు గండ్లు పడకుండా వెంటనే చర్యలు చేపట్టాలి. లోతట్టు ప్రాంతాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర విపత్తు నిర్వహణశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా భారీ ఆయా జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. నీటిపారుదల, విపత్తు నిర్వహణ, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ శాఖలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఇదే సమయంలో సీఎల్పీ నేత రేవంత్ రెడ్డి కూడా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో మిచౌంగ్ తుఫాను ప్రభావంపై ఐఎండీ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో.. అధికారులు వెంటనే అలర్ట్ అవ్వాలన్నారు. వరి ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని.. ఏజెన్సీ, లోతట్టు ప్రాంతాల్లో జన జీవనానికి ఇబ్బంది కలుగకుండా చూడాలని.. అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

# ఎపిలో పంచాయితీ నిధుల దుర్వినయోగం

### జీరో అవర్‌లో ప్రస్తావించిన ఎంపి రఘురామ



**న్యూఢిల్లీ,డిసెబర్5 :** ఎపిలో పంచాయితీ నిధుల దుర్వినయోగంపై చర్యలు తీసుకోవాలని లోక్‌సభలో పంచాయతీ నిధుల మళ్లింపుపై జగన్ ప్రభుత్వాన్ని వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణమ రాజు ప్రశ్నించారు. ఏపీలో గ్రామస్వరాజ్యానికి జగన్ ప్రభుత్వం తూట్లు పొడిచింది. లోక్‌సభలో జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.569కోట్లలో ఒక్క పైసా కూడా పంచాయతీలకు వెళ్లలేదని ఎంపీ రఘురామ అన్నారు. 10 రోజుల్లో నిధులను విడుదల చేయాలని కేంద్రం ఆదేశించినా గత మూడు నెలల్లో ఒక్క పైసా కూడా ఇవ్వలేదని చెప్పారు. వలంటీర్ వ్యవస్థ వల్ల కూడా పంచాయతీలకు తీరని నష్టం జరుగుతుందన్నారు. వలంటీర్ వ్యవస్థపై కేంద్రం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘురామ కోరారు.

# దూకుడు స్వభావంతో దూసుకు వచ్చిన రేవంత్

(మొదటిపేజీ తరువాయి)

ఇక తెలుగుదేశంలో ఉండగా శాసన మండలి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేయడానికి నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్‌కు లంచం ఇవ్వజూపిన కేసులో మే 31 2015న, రేవంత్ రెడ్డిపై స్టింగ్ ఆపరేషన్ చేసి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అరెస్టు చేసింది. అవినీతి నిరోధక చట్టం సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నమోదయ్యింది. రేవంత్‌తో పాటు మరో ఇద్దరు – బిషప్ సెబాస్టియన్ హ్యారీ, ఉదయ్ సింహాలను అరెస్ట్ చేసింది. వీరిని చర్లపల్లి సెంట్రల్ జైలుకి తరలించింది. జూన్ 30న వీరికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. 2015 జులై 1న రేవంత్ రెడ్డి విడుదలయ్యారు. ఈ కేసు తాలూకు చేదు అనుభవాలు ఇప్పటికీ రేవంత్‌ని వెంటాడుతున్నాయి. ఏదేమైనా రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఇప్పుడు కాంగ్రెస్ ముందు ఆరు గ్యారంటీ స్కీమ్‌లు ఉన్నాయి. అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవల్సి ఉంటుంది.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ మలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

వనపర్తిలో పాలిటెక్నిక్ చేశారు. తొలుత 2002లో తెరాసలో చేరారు. ఆ పార్టీలో కొంతకాలమే కొనసాగారు. ప్రత్యక్ష రాజకీయాల్లో తొలిసారి 2006లో జడ్పీటీసీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. తన సొంతూరైన కొండారెడ్డిపల్లి అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్నా.. కల్వకుర్తి నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను కూడగట్టి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి.. జడ్పీటీసీ సభ్యునిగా గెలుపొందడం విశేషం. అనంతరం 2007లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్‌లో దాదాపు 100 ఓట్ల ఆధిక్యమున్న అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించారు. ఆ తర్వాత 2008లో రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి బరిలో దిగిన ఆయన.. కాంగ్రెస్ అభ్యర్థి గురునాథ్‌రెడ్డిపై 6,989 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 2014 ఎన్నికల్లో 14,614 ఓట్ల ఆధిక్యంతో రెండోసారి అక్కడే ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తెలుగుదేశం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, శాసనసభా పక్ష నేతగా తెలంగాణ అసెంబ్లీలో భారాసకు వ్యతిరేకంగా పోరాడారు. 2017లో కాంగ్రెస్‌లో చేరారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ.. 2019 మే నెలలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానం నుంచి ఎంపీగా విజయం సాధించారు. 2021లో పీసీసీ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన రేవంత్.. కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపును తీసుకొచ్చి శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హెలికాప్టర్‌లో సుడిగాలి పర్యటనలతో నెల రోజుల్లో ఏకంగా 83 ప్రచార సభలో పాల్గొన్నారు. తన కొడంగల్ స్థానంలో గెలవడమే కాకుండా పార్టీ అభ్యర్థుల్ని గెలిపించడమే లక్ష్యంగా ప్రచారం చేసి కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించారు. ఈక్రమంలో తనకు తిరుగులేదన్న ధీమాలో ఉన్న కెసిఆర్‌ను మట్టి కరిపించారు. రాజకీయ ఎత్తులతో చిత్తు చేశారు.

# నామినేటెడ్ పదవులకు కొనసాగుతున్న రాజీనామాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నతాధికారుల నుంచి మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి పనిచేయడం ఒక మంచి అనుభవాన్ని మిగిల్చిందన్నారు. విధి నిర్వాహణలో తనకి అండగా ఉన్న కేటీఆర్ హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ సిఎం అభ్యర్థి రేవంత్‌రెడ్డి

అయితే అనూహ్యంగా హైదరాబాద్‌లో ఉన్న రేవంత్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. సిఎం పదవికి రేవంత్ పేరునే నేతలంతా ఖరారు చేశారని, మంత్రివర్గ కూర్పుపై తుదినిర్ణయం తీసుకునేందుకే రేవంత్‌ను ఢిల్లీకి రావాలని ఆదేశించారని సమాచారం. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కాంగ్రెస్ ముఖ్యనేతలతో కీలక సమావేశం జరిగిం ఈ భేటీలో కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క పాల్గొన్నారు. తెలంగాణకు కాబోయే సీఎం అభ్యర్థిపై చర్చించిట్లు తెలుస్తోంది. సీఎం అభ్యర్థి ఎంపికపై కాసేపట్లో ప్రకటన వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా తమకు ఆమోద యోగ్యమేనని భట్టి విక్రమార్క, ఉత్తమ్‌లు తెలిపారు. తన అభిప్రాయం కూడా కాంగ్రెస్ హైకమాండ్‌కు చెప్పానని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సీఎం అయ్యేందుకు నాకు అన్ని అర్హతలు ఉన్నాయని, మొదటి నుంచి తాను కాంగ్రెస్‌లోనే ఉన్నానని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం అభ్యర్థి ఎంపికపై హైకమాండ్ అన్ని ఆలోచనలు చేస్తుందని, నలుగురు.. ఐదుగురు రేసులో ఉండటం తప్పుకాదని ఉత్తమ్ అన్నారు. హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, పార్టీ అంతర్గత విషయాలు బయటకు చెప్పలేనని ఉత్తమ్ తెలిపారు. తాజాగా ప్రమాణస్వీకారానికి రాజ్‌భవన్‌లో సైతం ముమ్మర ఏర్పాట్లు జరిగాయి. ఈ క్రమంలో పార్టీ పరిశీలకుల సమావేశంలో సోమవారం సీఎల్పీ మీటింగ్ జరిగింది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలంతా సీఎం ఎంపిక బాధ్యతను అధిష్ఠానానికి అప్పగించారు. సీఎం పదవి, కేబినెట్ బెర్తుల విషయంలో పంచాయితీ నేపథ్యంలో వాయిదాపడింది. ముఖ్య నేతలు పట్టువీడకపోవడంతో డీకే శివకుమార్‌తో పాటు పరిశీలకులను అధిష్ఠానం ఢిల్లీకి పిలిపించిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు సీనియర్లు సైతం ఢిల్లీలో మకాం వేశారు. ఎవరికి వారు తమ బెర్తుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి పదవి కోసం కూడా పలువురు నేతలు ఢిల్లీలో అప్పుడే లాబీయింగ్ మొదలు పెట్టారు. తాజాగా మరో నేత సైతం ఢిల్లీలో ప్రత్యక్షమ య్యారు. బెల్లంపల్లి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన జీ వినోద్ ఢిల్లీలో మకాం వేసారు. మంగళవారం కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీతో భేటీ అయ్యారు. అయితే, వినోద్ సోదరుడు సైతం వివేక్ చెన్నూరు నుంచి బరిలోకి దిగి విజయం సాధించారు. ప్రస్తుతం అన్నాదమ్ముళ్లు ఇద్దరు మంత్రి పదవి కోసం పోటీపడుతున్నారు. అయితే, ఇద్దరిలో ఒకరికి మాత్రమే పదవి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉండడంతో ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో మంత్రిగా పని చేసిన అనుభవం ఉన్న వినోద్ ఢిల్లీలో లాబీయింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీ అధినేత్రి సోనియాగాంధీని కలిశారు. తాను గతంలో మంత్రిగా పని చేశానని.. తనకు మరోసారి కేబినెట్‌లో అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిసింది. మరో వైపు వివేక్ మాత్రం హైదరాబాద్‌లోనే ఉండి మంతనాలు చేస్తున్నారు. సీఎం రేసులో ఉన్న టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డితో మంతనాలు జరుపుతున్నారు. మంత్రి పదవి ఇస్తేనే కాంగ్రెస్‌లో చేరేందుకు వివేక్ సమ్మతించారని ఆయన వర్గీయులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అన్నాదమ్ముళ్లు ఇద్దరు కేబినెట్ బెర్తు కోసం లాబీయింగ్ చేస్తున్నారు. సోనియా సమావేశం అనంతరం మీడియాతో వినోద్ మాట్లాడుతూ.. తాను 2004-2009 వరకు మంత్రిగా పని చేశానన్నారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన అవకాశంతో మరోసారి కేబినెట్‌లో చోటు చేసుకోసం రెక్వెస్ట్ కోసం ఢిల్లీకి వచ్చానని.. ఈ మేరకు సోనియాకు విజ్ఞాపనపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. మంత్రి పదవి ఖాయమనే సంకేతాలున్నాయన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎంపికపై సీనియర్లు చర్చలు జరుపుతున్నారన్నారు. ఇవాళ లేదంటే రేపు సీఎంను ప్రకటించే అవకాశం ఉందన్నారు. 7వ తేదీన.. లేదంటే 9న కొత్త సీఎం ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంటుందన్నారు. సీఎం అభ్యర్థిత్వంపై మల్లికార్జున ఖర్గే, డీకే శివకుమార్ చర్చలు జరుపుతున్నారన్నారు. ఎమ్మెల్యేల అందరికీ అభిప్రాయాలను తీసుకొని హైకమాండ్‌కు పంపారన్నారు.

# పార్లమెంట్‌లో ప్లకార్డుల ప్రదర్శన నిషేధం

### ఎవరైనా అలాచేస్తే చర్యలు తీసుకుంటాం

### ఎంపిలను హెచ్చరించిన స్పీకర్ ఓంబిర్లా

**న్యూఢిల్లీ,డిసెబర్5 :** లోక్‌సభలో ప్లకార్డులు తీసుకుని రావొద్దని.. సభలో గౌరవం, క్రమశిక్షణను కొనసాగించాల్సిన అవసరం ఉందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంపీలకు హెచ్చరిక జారీ చేశారు. ప్లకార్డులు సరికాదన్నారు. ఇది పార్లమెంట్రీ వ్యవహారాలకు తగదన్నారు. ఒకవేళ ఎవరైనా ప్లకార్డులు తీసుకొస్తే మాత్రం.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. తనపై కించపరిచే వ్యాఖ్యలు చేసినందుకు బీజేపీ ఎంపీ రమేశ్ బిధురిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. బీఎస్పీ సభ్యుడు డానిష్ అలీ పార్లమెంట్ ఎదుట ప్లకార్డు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే.. స్పీకర్ ఓంబిర్లా ఎంపీలను ఈ మేరకు హెచ్చరించారు. సోమవారం డానిష్ అలీ తన మెడకు ప్లకార్డు వేలాడదీసుకుని పార్లమెంట్ బయట నిరసన వ్యక్తం చేశారు. తనని బీజేపీ ఎంపీ రమేశ్ బిధురి కించపరిచే వ్యాఖ్యలు చేశారని.. అగౌరవ పరిచారని అందులో రాసి ఉంది. కాబట్టి.. ఆయనపై చర్యలు తీసుకొని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి స్పీకర్ ఓంబిర్లా దృష్టికి తీసుకెళ్లాలి. ప్లకార్డును తొలగించాలని డానిష్ అలీని సూచించాలని ఆయన అభ్యర్థించారు. ఈ నేపథ్యంలోనే స్పీకర్ ఓంబిర్లా స్పందిస్తూ.. సోమవారం జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ మీటింగ్‌లో కొత్త పార్లమెంట్ హౌస్‌లో ప్లకార్డులు తీసుకురాబోమని పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. పార్లమెంట్‌లో గౌరవం, క్రమశిక్షణ పాటించాలని అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ ప్లకార్డులు తీసుకొస్తే.. ఆ ఎంపీలపై చర్యలు తీసుకుంటా అని ఓంబిర్లా చెప్పుకొచ్చారు. ప్లకార్డులతో సభకు రావడం పార్లమెంటరీ నిబంధనలకు విరుద్ధమని, బీఎస్పీ ఎంపీ డానిష్ అలీని వెంటనే సభ నుంచి బయటకు వెళ్లాలని స్పీకర్ ఓం బిర్లా సూచించారు. సభ నిబంధనలను ఉల్లంఘించవద్దని ప్రతి సభ్యునికీ విజ్ఞప్తి చేశారు. అందరూ సంయమనం కొనసాగించాలని, సానుకూల మనస్సుతో రావాలని ఆశిస్తున్నానని చెప్పారు. అయితే.. స్పీకర్ మాటల్ని పట్టించుకోకుండా రమేష్ బిధూరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డానిష్ అలీ తన నిరసనలను కొనసాగించారు. దీంతో స్పీకర్ సహనం కోల్పోయారు.




ప్లకార్డులతో సభకు రావడానికి ఎవరినీ అనుమతించనని తెగేసి చెప్పారు. అనంతరం సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

# ఆర్టీసీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం

### ఒకే గొడుకు కిందకు అన్ని సేవలు

### నల్సాఫ్ట్ సంస్థతో ఆర్టీసీ ఒప్పందం

హైదరాబాద్,డిసెంబర్5(ఆర్‌ఎన్‌ఎ): ప్రయాణీకులకు మెరుగైన, సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు గాను టీఎస్‌ఆర్‌టీసీ తాజాగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతమున్న అత్యాధునిక సాంకేతికను వినియోగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ ప్రాజెక్ట్ అమలుతో ఆధునికీకరణ వైపు దిశగా ముందడుగు వేసింది. డిజిటలైజేషన్ ఆవశ్యకతను గుర్తించి, ఈఆర్పీ ప్రాజెక్టులో భాగంగా సెంట్రలైజ్డ్ ఇంటిగ్రేటెడ్ సొల్యుషన్ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అందుకు నల్సాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో సంస్థతో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం హైదరాబాద్ బస్ భవన్‌లో సంస్థ ఉన్నతాధికారులతో కలిసి.. టీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. సందర్భంగా వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. టీఎస్‌ఆర్‌టీసీ సంస్థ సేవలను ఒకే గొడుగు కిందికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈఆర్పీ ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు వెల్లడించారు పది నెలల వ్యవధిలో ఈ ప్రాజెక్టుని అమల్లోకి తెచ్చాం. సమర్థవంతమైన ఆదాయ నిర్వహణ, వ్యయ నియంత్రణ కోసం సకాలంలో చర్యలకు సీఐఎస్ ప్రాజెక్ట్ దోహదపడుతోంది. అలాగే.. కేంద్రీకృత సమగ్ర డేటా లభ్యత, భద్రతతో పాటు మానవశక్తి వినియోగాన్ని అందిస్తుంది. అంతేకాదు.. ఆపరేషన్లపై కేంద్రీకృతం చేయడం, మార్గాలను క్రమబద్ధీకరించడం, ఇంధన నిర్వహణ, వ్యక్తిగత స్టోర్‌లు, వర్క్‌షాపులు, ఆదాయ నిర్వహణ, పే రోల్ వంటి కార్యకలాపాల నిర్వహణలో.. రాష్ట్రంలోని అన్ని డిపోలు, జోన్లతో పాటు ప్రధాన కార్యాలయం లోని వివిధ విభాగాలన్నింటినీ ఈఆర్పీ ఏకీకృతం చేస్తోంది. ఈ సేవల్ని



వినియోగించుకోవడంలో దేశంలోని ఆర్టీసీల్లో టీఎస్‌ఆర్టీసీ మొదటిది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేశామని చెప్పుకొచ్చారు. నల్సాఫ్ట్ సీఈఓ నల్లూరి వెంకట్ మాట్లాడుతూ.. మెరుగైన సేవల్ని అందించేందుకు టీఎస్‌ఆర్టీసీతో భాగస్వామ్యం కావడం తమకు సంతోషంగా ఉందన్నారు. సమష్టి కృషి, అంకితభావంతో పని చేసి.. నిర్దేశించిన కాలానికే పూర్తి చేయగలిగామని చెప్పారు. ఆధునిక సాంకేతితను అందిపుచ్చుకోవడంలో టీఎస్‌ఆర్టీసీ ముందంజలో ఉందన్న ఆయన.. ఈ ప్రాజెక్టుని సకాలంలో పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావడంలో సహకరించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా.. 9 వేలకు పైగా బస్సులు, 50 వేల మంది ఉద్యోగులు కలిసిన టీఎస్‌ఆర్టీసీ ప్రతిరోజూ 35 లక్షల కిలోమీటర్ల నడుపుతూ సుమారు 45 లక్షల మంది ప్రయాణికులకు రవాణా సేవలు అందిస్తోంది. ఇంత విస్తృత నెట్వర్క్ కలిగి ఉన్న సంస్థ.. తాజా నిర్ణయంతో అన్ని సేవలను ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చింది.

# బాపట్ల వద్ద తీరం దాటిని మిచాంగ్



- తుఫాన్ ధాటికి నేలకొరిగిన చెట్లు
- కూలిన కరెంట్ స్తంభాలు..పలుచోట్ల విద్యుతు అంతరాయం
- కొట్టుకు పోయిన గుడిసెలు.. నీటమునిగిన పంటలు
- తీరప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు
- వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**విశాఖపట్నం/విజయవాడ,ఫిబ్రవరి10 :** తుఫాన్ మిచాంగ్.. తీరం దాటింది. చీరాల, బాపట్ల మధ్య.. తీరం దాటింది. తీరం దాటే సమయంలో 110 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీచాయి. గాలుల తీవ్రతకు చెట్లు కూలిపోయాయి.. విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగిపోయాయి. కరెంట్ సరఫరా నిలిచింది. తీరానికి 10 కిలోమీటర్ల పరిధిలోని ఉన్న గ్రామాల్లోని పూరిళ్లు కూలిపోయాయి. తీరం సమీపంలో.. రోడ్లపై ఉన్న చిన్న తాత్కాలిక దుకాణాలు ఈదురుగాలులకు కొట్టుకుపోయాయి. జాతీయ రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. వందల సంఖ్యలో రైలు సర్వీసులను రద్దు చేశారు అధికారులు. మచిలీపట్నం నుంచి చెన్నై వరకు సముద్రం 30 మీటర్లు ముందుకు వచ్చింది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో నెల్లూరు, కావలి మధ్య తీరాన్ని తాకిన మిచాంగ్ తుఫాన్.. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో బాపట్ల, చీరాల మధ్య తీరాన్ని దాటింది. తీరం దాటిన సమయంలో గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈదురుగాలులకు తీవ్ర నష్టం వచ్చింది. తుఫాను ప్రభావంతో ప్రకాశం, గుంటూరు, కృష్ణ, వెస్ట్ గోదావరిలో, విశాఖ ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చెన్నై, నెల్లూరు జిల్లాలో గాలుల తీవ్రత కొంత తగ్గుముఖం పట్టినప్పటికీ వర్షాలు కొనసాగనున్నాయి. తుఫాను ఉత్తర దిశగా నెమ్మదిగా ముందుకు కదులుతోంది. తీరం దాటే సమయంలో గంటకు 90 నుండి 100 కిలోమీటర్లు కొన్నిసార్లు 110 కిలోమీటర్లు గాలులు వీచనున్నాయి. ముంపు ప్రాంతాల్లో సముద్రం కూడా ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని.. అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్ళకూడదని హెచ్చరించారు. ఇటు రాయలసీమ, తెలంగాణ జిల్లాల్లో కూడా వర్షాలు ఓ మోస్తారుగా కురుస్తున్నాయి. మరో 24 గంటల పాటు వర్షాలు కొనసాగనున్నాయి. తుపాను దృష్ట్యా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులపై సీఎం జగన్ ఆరా తీశారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ సెక్రటరీ ఇంతియాజ్, సీఎంఓ అధికారులతో సీఎం జగన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ' బాధితులకు మంచి సదుపాయాలు అందించాలి. సౌకర్యాల కల్పనలో ఎలాంటి పొరపాట్లు రాకుండా చూడాలన్నారు. నెల్లూరు, తిరుపతి సహా తుపాను వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో కరెంటు సరఫరా వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి. మనుషులు, పశువులు మరణించినట్టు సమాచారం అందితే 48 గంటల్లోగా పరిహారం అందించాలి. తుపాను తగ్గిన వెంటనే ఎన్యుమరేషన్ కూడా ప్రారంభం కావాలి. గ్రామ, వార్డు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను వాడుకుని రేషన్ పంపిణీ సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు సీఎం జగన్ సూచించారు. చీరాల, బాపట్ల మధ్య పయనించి అక్కడ పూర్తిగా తీరం దాటనుందని సీఎంకు అధికారులు వివరించారు. తిరుపతి, నెల్లూరు జిల్లాలో తుపాను ప్రభావం ఈ ఉదయం నుంచి క్రమంగా తగ్గుముఖం పడుతోందని, ఆ జిల్లాల్లో సహాయ కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. అదే సమయంలో ప్రకాశం, గుంటూరు, కృష్ణా తదితర జిల్లాల కలెక్టర్లనూ అప్రమత్తం చేశామన్నారు. ఇప్పటివరకూ 211 సహాయ శిబిరాల్లో సుమారు 9,500 మందిని తరలించినట్లు అధికారులు వెల్లడించారు. తిరుపతి, నెల్లూరు, కృష్ణా జిల్లాల్లోనూ తుఫాన్ ఎఫెక్ట్ ఉంది. ఏపీలోని 10 జిల్లాల్లో కుండపోత వర్షాలు పడుతున్నాయి. రాబోయే 24 గంటలు అంటే..బుధవారం రాత్రి వరకు తుఫాన్ ప్రభావం ఉంటుందని.. అతి భారీ వర్షాలు పడతాయని ప్రకటించింది వాతావరణ శాఖ. ఇప్పటికే బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో వాగులు, నదులు పొంగి పొర్లుతున్నాయి. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మిగ్‌జాం తుపాను ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఒంగోలుకు 25 కి.మీ, బాపట్లకు 60 కి.మీ, మచిలీపట్నానికి 130 కి.మీ దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉన్నట్లు అధికారులు తెలిపారు. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కి.మీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని చెప్పారు. తుపాను తీరం దాటి సమయంలో వర్ష తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు, ఇప్పటివరకూ 211 సహాయక శిబిరాల్లో 9,500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. తుపాను ప్రభావంతో నెల్లూరు, బాపట్ల, ప్రకాశం సహా 11 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. తుఫాన్ కారణంగా తీరప్రాంతాల్లో ఈదురు గాలులతో చాలా చోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ఈ క్రమంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఉదయం 6.30 గంటల వరకు బాపట్లలో 21.36 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవగా, నెల్లూరు 28.95, మచిలీపట్నం 14.93, కావలి 14.26, ఒంగోలు 11.44, కాకినాడ 5.9, నర్సాపూర్ 5.85, అనకాపల్లి 3.35, పొదలకూరు 20.75, రేపల్లె 1.17, చిత్తూరు 1.25, నర్సారావుపేట 1.15 సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. తుపాను ప్రభావంతో ఇప్పటికే నిజాంపట్నం హార్బర్ లో అధికారులు పదో నెంబర్ హెచ్చరిక జారీ చేశారు. తీర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాగా, గడిచిన 20 సంవత్సరాల్లో నిజాంపట్నం హార్బర్ లో పదో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేయడం ఇదే మొదటిసారి.

# దూకుడు స్వభావంతో దూసుకు వచ్చిన రేవంత్

స్థాయి నుంచి రాజకీయ నేతగా ఎదిగారు. మొదట జడ్పీటీసీ ఇండిపెండెంట్ గా గెలిచారు. అప్పట్లో కాంగ్రెస్, టీడీపీ, టీఆర్ఎస్, బీజేపీ వంటి పార్టీలను ఎదుర్కొని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మిడ్జిల్ నుంచి 2007లో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. ఈ గెలుపుతో పార్టీలన్నీ ఒక్కసారిగా రేవంత్ వైపు చూసేలా చేశాయి. అక్కడే ఆయన నాయకత్వం బయటపడింది. తర్వాత ఎమ్మెల్సీగా గెలిచారు. అప్పటికే అధికారంలో ఉన్న కాంగ్రెస్.. పార్టీలో జాయిన్ కావాలని ఆహ్వానించినా.. దివంగత సీఎం ఎన్టీఆర్, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉన్న అభిమానంతో టీడీపీలో చేరారు. తెలుగుదేశం పార్టీ నుంచి 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ అభ్యర్థులు రావులపల్లి గుర్నాథ్ రెడ్డి పై విజయం సాధించారు. ఆ విజయం ఆయన చరిష్మాను మరింతగా పెంచింది. తెలంగాణ ఏర్పడ్డాక జరిగిన 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరఫున మరోసారి బరిలోకి దిగి ఆయన ఘన విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో టీఆర్ఎస్ అధికారం చేపట్టింది. అప్పటి నుంచి అధికార పార్టీకి వ్యతిరేకంగా పోరాడుతూ ఉండేవారు. 2014 - 2017 మధ్య టీడీఎల్పీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్నారు. 2017 అక్టోబర్‌లో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. 3 ఏళ్ల అనధికాలంలోనే ఎవ్వరికీ దక్కని హోదాతో కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించింది. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. అనంతరం 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019 మే లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎంపీగా గెలిచారు. అనంతరం రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా జూన్ 26, 2021లో కాంగ్రెస్ పార్టీ నియమించింది. 2021 జులై 7న అప్పటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్యం ఠాగూర్ సమక్షంలో టీపీసీసీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అప్పటి నుంచి కేసీఆర్ పాలనపై వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. ఆయన్ని ఓడించడం కోసం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సర్వశక్తులూ ఒడ్డారు.

# కాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### కారు లోయలో పడి ఏడుగురు దుర్మరణం



**శ్రీనగర్,డిసెంబర్5 :** జమ్మూ కశ్మీర్‌లోని గాందర్‌బల్ జిల్లా శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై మంగళవారం ఘోర ప్రమాదం జరిగింది. జోజిలా పాస్ వద్ద కారు లోయలో పడి ఏడుగురు టూరిస్టులు దుర్మరణం పాల్యయారు. సమాచారం తెలిసిన వెంటనే సోనామార్గ్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటన వివరాల ప్రకారం, ప్రమాద సమయంలో కారులో ఏడుగురు టూరిస్టులు, డ్రైవర్ ఉన్నారు. రోడ్డుపై దట్టమైన మంచు ఉండటంతో కారు స్కిడ్ అయి లోయలోకి పడినట్టు చెబుతున్నారు. మృతులంతా కేరళకు చెందిన వారిగా తెలుస్తోంది. తీవ్రంగా గాయపడిన కారు డ్రైవర్‌ను అజాద్ అహ్మద్ అవాన్‌గా గుర్తించారు. అతని పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో స్కిమ్స్‌కు తరలిస్తున్నారు. గత నెలలో కూడా జమ్ముకశ్మీర్‌లోని దోడా సమీపంలో ఒక బస్సు లోయలో పడి 36 మంది దుర్మరణం పాలయ్యారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై గురుతర బాధ్యతలు !

తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న కాంగ్రెస్ పార్టీపై గురుతర బాధ్యతలు ఉన్నాయి. ఎన్నికల ముందు లేవనెత్తిన వివిధ సమస్యలను నెమరు వేసుకుని పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉంది. ప్రధానంగా ఆర్థిక క్రమశిఓణ పాటించాల్సి ఉంది. ఉదార పథకాలను పక్కన పెట్టి బొక్కసం నిండుకునేలా మెల్లగా అడుగులు వేయాలి. అనేక పథకాలను సమీక్షించి కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఆర్థిక క్రమశిక్షణ సాధ్యం కాదు. ఇందులో ప్రధానంగా ధరణి అక్రమాలను నిరోధించాలి. రైతుబంధును సరళీకరించాలి. చిన్న, చిన్నాకరు రైతులకు మాత్రమే సాయం అందేలా చూడాలి. ఫామ్‌హౌజ్‌ల కోసం కొనుకున్న భూములకు రైతుబంధు అమలు చేయకుండా చూడాలి. కిలో రూపాయి బియ్యంపైనా సమీక్షించాలి. ఇబ్బడిముబ్బడిగా ఉన్న తెల్లకార్డులను తొలగించాలి. పేదరికంపై హేతుబద్దత ఆధారంగా ముందుకు సాగాలి.డబ్బుల పందేరం చేసే కార్యక్రమం లేదా పథకం ఏదైనా సమీక్షించాల్సిందే. దళితబంధు, బిసిబంధు లాంటి డబ్బుల పందేరాన్ని ఆపాలి. ఎస్సీ కార్పోరేషన్ను పునరుద్దరించి దళితులు స్వయంశక్తితో ఎదిగేందుకు వడ్డీరహిత రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించాలి. మార్కెట్లో బియ్యం ధరలు మండిపోతున్నాయి. ఈ క్రమంలో కిలో రూపాయి బియ్యం ఇవ్వడం దోచి పెట్టడమే తప్ప మరోటి కాదు. అలాగే ఇబ్బడిముబ్బడిగా సలహాదారు లను పెట్టే సంప్రదాయాన్ని పక్కన పెట్టాలి. వీటికి లక్షల్లో జీతాలు తగలేసి, ప్రభుత్వ ఖజానాను దివాళా తీయించడం మానుకోవాలి. ఇకపోతే విభజన సమస్యలపై కేంద్రంతో పోరాడి సాధించాలి. ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను పార్లమెంట్ వేదికగా నిలదీయడంలో తెలంగాణ కాంగ్రెస్ ముందుండాలి. ఎపి విభజన జరిగాక ఇరు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కేంద్రంపై ఒత్తిడి పెంచలేక పోయాయి. అందువల్ల కేంద్రం నిర్మాణాత్మక సహకారం అందించలేక పోయింది. ఎపి రాజధానిపై కేంద్రం చేతులెత్తేసింది. పేరుకు అమరావతి అని గెజిట్ చూపుతున్నా జగన్ చేస్తున్న పనులకు సహకారం ఇస్తోంది. అందుకే జగన్ కూడా విశాఖ స్టీల్ ఆందోళనలను పట్టించుకోవడంలేదు. కడప ఉక్కును పక్కన పెట్టారు. బయ్యారం ఉక్కు ఊసే లేదు. ఇక ఏంచేశారో చెప్పడానికి ఏమీ లేదు. ఆత్మనిర్భరభారత్ పేరుతో మోడీ పదేపదే మాటలు వల్లిస్తున్నా ప్రయోజనం శూన్యం అని తేలింది. కనీసం ఉభయరాష్ట్రాల మధ్య సమస్యలను పట్టించుకోలేదు. అందుకు ఇటీవలి సాగర్ జలాల వివాదమే తాజా ఉదాహరణ. ఈ క్రమంలో తెలంగానలో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వం విజబజన సమస్యలపై గట్టిగా నిలదీయాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇప్పటికే కృష్ణా, గోదావరి జలవివాదాన్ని కూడా సత్వరంగా పరిష్కరించాలన్న ఆలోచన ప్రయత్నం చేయలేదు. విభజన సమస్యల పరిష్కారం పేరుతో కమిటీ వేసినా..విభజన హామీలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదు. దీనిపై ఈ రెండు రాష్ట్రాలు నేరుగానే పోరాడాల్సిన అవసరం వచ్చింది. సమస్యలను నాన్చకుండా త్వరగా పోరాడితేనే మంచిది. ఇకపోతే వివిధ సమస్యలపై ఎపిలో మాత్రం నేతలు నిలదీయలేక పోతున్నారు. చంద్రబాబు, కెసిఆర్‌లు కేంద్రంతో సయోధ్యతో ఉన్నా కూడా లాభం చేకూరలేదు. స్థానిక బిజెపి నేతలు కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమస్యలు ప్రస్తావించి సాధించే తెలివిని ప్రదర్శించలేదు. దూకుడు రాజకీయాలతో, వారు చేస్తున్న విన్యాసాలు అభాసుపాలు చేస్తున్నాయి. మొత్తంగా విభజన వల్ల తెలంగాణ కొంత పురోగమిస్తున్నా ఎపిలో మాత్రం అలాంటి ఛాయలు కానరావడం లేదు. నాయకత్వ లోపం కూడా కారణంగా భావించాలి. ఈ క్రమంలో గత విభజన సమయంలో ఇచ్చిన హామీలను ముందుకేసి..అసలు కేంద్రం ఎందుకిలా వ్యవహరి స్తున్నదో నిలదీయాలి. ఇలా చేయడం వల్ల ఎపిలో కూడా కాంగ్రెస్‌కు లబ్ది చేకూరుతుంది. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం రాష్ట్రానికి ద్రోహం చేసినా వైసిపి, తెలుగుదేశం పార్టీలు పెద్దగా పోరాడలేదు. మోడీ బురిడీ కొట్టించి కాలయాపన చేయడంతో తొమ్మిదేళ్లు గడిపేశారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా కేంద్రం విధానాలపై రాజీపడకుండా ఎపి నేతలు పోరాడలేక పోతున్నారు. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న వైరుధ్యాల కారణంగా కేంద్రం లాభపడుతోంది. గతంలో దీర్ఘకాలం బిజెపితో టిడిపి సాగించిన పొత్తు రాజకీయాలు కూడా దీనికి ఒక కారణం. ఇకపోతే అధికారంలోకి రాకముందు జగన్ ఇచ్చిన అనేకానేక సమస్యలు ఆచరణకు నోచుకోవడం లేదు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేయడానికి, మూసేయడానికి వెనకాడలేదు. ఇప్పుడు జగన్ మోహన్‌రెడ్డి కూడా అదే పని చేస్తున్నారు. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానీకి ధారాదత్తం చేస్తున్నది. గంగవరం పోర్టును అప్పగించేశారు. సహకార చెక్కర, పాలసంఘాలను రెండు పార్టీలు దెబ్బతీశాయి. అందువల్ల మౌలికమైన ఆర్థిక విధానాలలో ఇద్దరికీ తేడా లేదు. తెలుగు ప్రజల భావోద్రేకాలకు అనుగుణంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మాటవరసకు వ్యతిరేకిస్తున్నప్పటికీ గట్టిగా నిలబడి తెగువతో పోరాటానికి ముందుకు రావటం లేదు. ప్రత్యేకహోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకుంటున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు సంక్షేమ పథకాలను పోటీలు పడి ప్రకటిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాటగా వీరి తీరున్నది. నరేంద్రమోదీ నాయకత్వంలో బిజెపి రెండోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు పూర్తికావస్తున్నా తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకపోగా పొగపెట్టారు. ప్రస్తుత సందర్భంలో నరేంద్రమోదీ ఇకముందు ఏదో చేస్తారనో ఆశలు పెట్టుకుంటే అంతే సంగతలు ఆయనను ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాల భవిష్యత్ ఏమిటన్నది ఉమ్మడిగా చర్చించాల్సిన అవసరం ఉన్నది. ప్రధానంగా తెలంగాణకు సంబంధించి ఇక్కడి కాంగ్రెస్ గట్టిగా నిలదీయాల్సిందే. బిజెపి నేతలను కూడా నిలదీయాలి. లేకుంటే సమస్యలు సమస్యలుగానే ఉంటాయి.

# ప్రతి పౌరునికి సమ న్యాయం జరగాలి

### డిసెంబర్6....రాజ్యాంగనిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా.....



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టు బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్ధం చేశారు. భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు. రాజ్యాంగ మంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసన సభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయా లను ప్రతిబింబించా లన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితం గానే ప్రపంచం లోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచం లోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి. కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు.2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాత ప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్క రించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతి రాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకా లతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది.



రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజా స్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది.

రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షిం చేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్ధ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. చట్టము ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనము ద్వారా బారతీయ న్యాయ వ్యవస్థ పాత్రను బలోపేతము చేయడం జరిగింది. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాధమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికీ రక్షణ న్యాయ వవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు. ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. అయితే కోర్టులలో కేసుల నమోదు రేటు రాను రాను పెరుగు తున్నది. న్యాయమూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారము సత్వరము జరుగక, చాలా కాల వ్యవధి పడుతున్నది. ఒక్క అమాయ కుడికి కూడా అన్యాయము జరగ కూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది. అందుకే న్యాయము అందడంలో జాప్యము కారణంగా చాలా మంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నారనేది వాస్తవం. అయితే న్యాయ వాద వృత్తిలో ఉన్న వారంతా చట్టబద్ధముగా సమస్యలను పరిష్కరించు కోవాల్సిందిగా ప్రజల్ని చైతన్య పరచాల్సిన అవసరము ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసము పెంపొందించ గలగాలి. భాదితుల హక్కులను కాపాడటం. తీవ్రమైన నేరాలను నివారించడం, ప్రపంచంలోని శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యయుత కృషి జరగాలి. అప్పుడే న్యాయ పరిరక్షణ సాకారం అవుతుంది.

# సమస్యలపై కమ్యూనిస్టుల రాజీలేని పోరు

- ఎపిలో అనేక సందర్భాల్లో రోడ్డెక్కిన ఎర్రజెండాలు
- ప్రజల సమస్యలపై దాటవేత ధోరణిలో పాలకులు



**అమరావతి,డిసెంబర్5 :** తెలంగాణతో పోలిస్తే ఎపిలో కమ్యూనిస్టులు వివిధ సమస్యలపై వీధిపోరాటాలు ఎక్కువగానే చేస్తున్నారు. ఉద్యోగుల ఆందోళనలకు మద్దతు ఇవ్వటం ద్వారా సమస్యను బాగాను హైలెట్ చేశారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అరచేతిలో వైకుంఠం చూపించారు. వాస్తవంలో ఆర్థిక సంక్షోభం తీవ్రతరమైంది. ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్య ప్రజల ఆదాయాలు కుంచించుకుపోతున్నాయి. ఆర్థిక వ్యత్యాసాలు తీవ్రతరమవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించటంలో జగన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యింది. అప్పులు చేయడం పంచి పెట్టడం అన్నరీతిలో పాలన సాగుతోంది. దీనిని ఎప్పటికప్పుడు కమ్యూనిస్టులు గట్టిగానే విమర్శిస్తున్నాయి. పోలవరం మొదలు, విశాఖ స్టీలు, కార్మికుల సమస్యలపై ఎపిలో కమ్యూనిస్టులు గట్టిగానే పోరాడుతున్నారు.ఇదే జగన్ ఆగ్రహానికి కారణమై ఉంటుంది. టిడిపి విమర్శిస్తే ఎదురుదాడి చేయొచ్చు. కానీ ఎర్రజెండాలు కూడా ఇలా చేయడమేంటన్న బాధ ఉండివుంటుంది.అందుకే అమరావతి, విశాఖ స్టీల్, కృష్ణపట్నం తదితర అంశాల్లో పెరుగుతున్న ప్రజా ఉద్యమాలు ఆటంకంగా మారుతున్నాయి. విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమం, విద్యార్థుల పోరాటాలు, మహిళ, దళిత, ఆదివాసీ ఉద్యమాలు, తాజా ఉద్యోగుల ఆందోళన ఇవన్నీ అందులో భాగమే. సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం ఆందోళనలను నిరంకుశంగా అణచటానికి ప్రయత్నం చేస్తున్నది. నష్టపోతున్న శ్రామికుల పక్షాన కమ్యూనిస్టులు, కార్మిక తదితర ప్రజాతంత్ర సంఘాలు నిలబడి పోరాడుతున్నాయి. ప్రజల మధ్య ఐక్యత కోసం కమ్యూనిస్టులు పోరాడుతున్నారు. వారిని చీల్చి ప్రజా ఉద్యమాలను బలహీన పర్చటానికి పాలక వర్గాలు కుట్ర పన్నుతున్నాయి. అందుకు కులం, మతం, ప్రాంతం లాంటి ఏ ఒక్క అంశాన్ని అధికార పార్టీ వదలటం లేదు. ఎపి కూడా అదానీ, అంబానీలకు స్థావరంగా మారింది. గంగవరం పోర్టు వాటాను అదానీపరం చేయటం తాజా ఉదాహరణ. కృష్ణపట్నం ఓడరేవు ఎప్పుడో వారి పరమైపోయింది. ఈ విధానాలను వ్యతిరేకిస్తున్న కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని, ప్రతిష్టను దెబ్బ తీయడానికి ఎర్రజెండాలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని సిపిఎం ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస రావు మండిపడ్డారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి చేసిన ద్రోహం చేసినా పోరాడలేని అశక్తతలో సిఎం జగన్ ఉన్నారని మండిపడ్డారు. అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశం వారికి లొంగిపోయి మతోన్మాద రాజకీయాలకు వంత పాడుతున్నాయి. బిజెపి మతోన్మాద ఎజెండాకు ప్రజా ఉద్యమాలు చెక్ పెడుతున్నాయి. నేరుగా కమ్యూనిస్టులపై విమర్శలు చేస్తే ప్రజలు సహించరు కాబట్టి అప్రతిష్టపాలైన తెలుగుదేశంతో ముడిపెట్టి కమ్యూనిస్టుల ప్రతిష్టను మసకబార్చాలనే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఉందన్నారు. చంద్రబాబు, జగన్ ఇద్దరూ తమ సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నారని వివిఎస్ ఆరోపించారు. రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేస్తున్నా ప్రశ్నించటం లేదు. అందుకే కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేస్తుంటే అధికార వైసిపికి కంటగింపుగా వుందన్నారు. ఆనాడు ఇదే రీతిలో కమ్యూనిస్టులపై దాడి చేసిన తెలుగుదేశం పార్టీ రీతిలోనే ఇప్పుడు జగన్ దాడికి దిగారని విమర్శించారు.


## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**' ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# ఫింగర్ ఆన్ లిప్స్



ఆర్ణ కొత్తగా స్కూల్లో చేరింది. కొత్తగా అంటే కొత్తగా ఏం కాదు, అంతకు ముందు ప్లేస్కూలుకు వెళ్ళింది. ఇప్పుడు మామూలు స్కూలుకు వెళుతున్నది. స్కూల్లో చాలా మంది కొత్త ఫ్రెండ్స్ ఉన్నారు. అంత మందిని ఒక్కసారిగా చూసేసరికి ఆర్ణకు చాలా సంతోషంగా ఉన్నది ఇంట్లో ఆర్ణ ఒక్కతే చెల్లెళ్ళు కానీ తమ్ముళ్ళు కానీ లేరు ఒకసారి మమ్మీని అడిగింది"మనింట్లో చెల్లి కానీ తమ్ముడు కానీ ఎందుకు లేరు మమ్మీ అందరింట్లో ఉన్నట్లు" అని. చూడు ఆర్ణా నేను, డాడీ ఆఫీసులకు వెళ్ళిపోతే చెల్లినో, తమ్ముడినో ఎవరు చూసుకుంటారు. అందుకే వద్దు తల్లీ అన్నది మమ్మీ దీప్తి. మరి తననెవరు చూసుకున్నారు అనుకుంది ఆర్ణ కానీ అడగలేదు.కొత్త స్కూల్లో చాలా మంది పిల్లలున్నారు ఆడుకోవాలని సంబర పడింది వర్ణ. కానీ ఇక్కడ ఎప్పుడూ పాఠాలు చెప్పడమే తప్ప ఆడుకోనివ్వడం లేదు. పీరియడకు పీరియడ్ కు మధ్యైనా కనీసం మాట్లాడుకుందామంటే “ఫింగర్ ఆన్ లిప్స్” అంటున్నారు. పాత స్కూల్లో బాగా ఆడించేవారు. ఈ స్కూలు లో పిల్లలు ఎక్కువ మంది ఉన్నారు. కానీ ఆడుకోనివ్వడం లేదు మాట్లాడు కోనివ్వడం లేదు. వరసగా పీరియడ్స్ ఖాళీ ఉండదు. లంచ్ టైములో అన్నం తినటమే సరిపోతున్నది. డ్రిల్ పీరియడ్ అంటూ లేనెలేదు . ఎప్పుడైనా క్యారం బోర్డు ఇస్తారు ఆడుకోమని. ఎప్పుడూ 'ఫింగర్ ఆన్ లిప్స్' అవటం తప్ప ఎలు మాట్లాడనే మాట్లాడనివ్వరు. స్కూల్లో ఉన్నంతసేపూ మాట్లాడే చాన్సే లేదు.స్కూలు వదిలేయగానే ఇంటికి ఆనందంగా వస్తుంది. ఆర్ణ స్కూల్లో జరిగిన విషయాలన్నీ చెప్పాలని ఉబలాటపడుతుంది కానీ ఇంటికి వచ్చెసరికి మమ్మీ డాడీ చూడు ఇంట్లో ఉండరు. అప్పటికి ఆఫీసు నుంచి రారు. ఎప్పుదో పొద్దుపోయి వస్తారు. ఆ టైముకు ఆర్ణకు నిద్రిస్తుంది. ప్రతిరోజూ ఆర్ణ కలలు కంటూనే ఉన్నది. స్కూల్లో ఫ్రెండ్సందరితో గలగల మాట్లాడుకోవాలని, ఎగిరి గంతులేయాలనీ అన్నిటికీ డిసిప్లిన్ అంటారు. పోనీ ఇంటికి వచ్చాక అన్ని కబుర్లూ అమ్మకు చెబుతూ ఉంటే, అమ్మ అన్నం నోట్లో పెడుతూ ఉంటే ఎంత కమ్మటి కల అనుకుంటుంది. ఈ కల ఎప్పటికీ నెరవేరదు. మాటలు రాని మూగదానిలా ఉండటమే బాగా చదువుకోవటమా! ఆనందంగా ఉండనవసరం లేదా! స్కూల్లోనేమో 'ఫింగర్ ఆన్ లిప్స్' అని మాట్లాడ నివ్వరు పోని ఇంట్లో మాట్లాడుకుందామంటే అమ్మ నాన్న ఆఫీసుల్లో ఉంటారు. నానమ్మ,తాతయ్య, ఒల్డేజ్ హోమ్ ఉంటారు ఏం చేయాలి? నేను ! బాధగా అనుకుంది ఆర్ణ.

**డా.. కందేపి రాణీప్రసాద్ రాణీప్రసాద్**

# చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు -కాంగ్రెస్ విజయం

ప్రజామంటలు

### గెలుపు ఓటములకు కారణాలు- ఒక విశ్లేషణ





**ఆట** ఆడుతున్నప్పుడు ఉండే ఆవేశకావేశాలు విజయవం వరించిన తర్వాత విజయోత్సవంగా మారుతాయి.. గెలిచిన తర్వాత ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. అంతదాకా సాగిన యుద్ధకాండ బీభత్సరసం తొలగిపోయి ప్రశాంత వాతావరణంలో పరిపాలనకు పూనుకోవాల్సి ఉంటుంది. గెలుపుకు బాట వేసిన పోరాటాలు, ఉ ద్యమాలు, స్ఫూర్తి, ప్రజల ఆకాంక్షలు, రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమ ఇప్పుడు మలుపు తిప్పిన చరిత్ర. వాటిని రికార్డు చేయడం అవసరం. ఆశయాల సాధనకు రేవంత్ రెడ్డితోపాటు ఎందరో అలుపెరుగని పోరాటాలు చేశారు. ఆరు గ్యార ంటీలు ప్రజలను బాగా ఆకర్షించాయి. దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నాయకత్వంలో రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో అనేక విషయాలు పొందుపరచబడ్డాయి. ప్రజలను కొత్తగా ఆలోచింపజేశాయి. మార్పు రావాలి. కాంగ్రెస్ రావాలి. సాలు దొర, సెలవు దొర వంటి నినాదాలు అద్భుతంగా ఆకర్షించాయి. రైతుబంధు బాధితులైన రైతు కూలీలు, కౌలుదార్లు, ధరణి బాధితులైన లక్షలాది పేద రైతులు మౌనంగా నిరీక్షించి సరైన నాయకత్వం రాగానే తమ అభిప్రాయాలను వెల్లడి చేశారు. నిరంతర ఆవేదనతో , ఉద్రేకంతో రగిలిపోయిన నిరుద్యోగులు నిప్పురవ్వలై గ్రామగ్రామాన ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. తమకు కావాల్సిన ప్రభుత్వం ఏమిటో అర్థం చేసుకున్నారు. ఓట్లు వేయించారు. ఒక నిరుద్యోగి, పేదరాలు బర్రెలక్క శిరీష ఎన్నికల్లో నిలబడి కోట్లాది హృదయాలను గెలుచుకొని ప్రపంచవ్యాప్తంగా యువతరంలో స్ఫూర్తి నింపింది. దాంతో నిరాశ నిస్పృహతో ప్రచారం చేద్దామనుకున్న నిరుద్యోగులకు, యువతకు ఊహించలేని ఉత్సాహం, ఆత్మ విశ్వాసం పెరిగింది. ఇది ప్రతి నియోజకవర్గంలో ఓట్ల రూపంలో ప్రతిఫలించింది. హైదరాబాద్ రింగ్ రోడ్డు చుట్టూత రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బిఆర్ఎస్ ఎక్కువ సీట్లు తెచ్చుకోవడం ప్రత్యేకంగా పరిశీలించాల్సిన అవసరం. వాళ్ళు గెలవడానికి ఓట్లు తక్కువ పోలవ్వడానికి రియల్ ఎస్టేట్కు, సాఫ్ట్వేర్ రంగానికి మధ్య ఏదో సంబంధం ఉండి ఉంటుందిఈ గెలుపు కాంగ్రెస్ గెలుపు మాత్రమే కాదు. తెలంగాణ రాష్ట్ర సాధకేవలం టిఆర్ఎస్ వల్లో, కేసిఆర్ వల్లో సాకారం కాలేదు. అది కోట్లాది ప్రజల త్యాగాలతో, ఉద్యమాలతో సాకారమైంది. అంతిమంగా సోనియాగాంధీ స్పీకర్ మీరాకుమార్, ప్రతిపక్ష బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్ కలిసి కట్టుగా పూనుకోవడంవల్ల తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ప్రజల దరి త్యాగాలను గెలపును కేసిఆర్ తనదే అని ప్రచారం చేసుకున్నారు. ఆ గెలుపు అందరిది. ఈ మాట అన్నందుకు ఈటల రాజేందర్ పై పగపట్టారు. ఒక సెక్షన్ ప్రజలకు దూరమయ్యారు. అక్కడి నుండి కేసీఆర్ అడుగులని తప్పటడుగులే. అలాగే కాంగ్రెస్ విజయం కూడా తెలంగాణ ప్రజల రెండవ విజయం. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఎన్ని వర్గాలు కలిసి ఉద్యమించాయో దాదాపు అన్ని విభిన్న వర్గాలు “గెలిపించిన చేత్తోనే ఓడించడానికి “ కృషి చేశాయి.ప్రజలు ఓపిక పట్టారు. లోలోపల బాధపడ్డారు. పదేళ్ళు గెలిచి భోగభాగ్యాలు అనుభవించిన వారికి సహజంగానే అహంకారం, గర్వం, నిర్లక్ష్యం తలకెక్కుతుంది. అందుకే అమెరికాలో నాలుగేళ్ళకోసారి రెండుసార్లకు మించి అధ్యక్షుడు కాకూడదని 200 యేళ్ళ క్రితమే రాజ్యాంగంలో పొందుపరుచుకున్నారు. బీసీల కుల గణన చేస్తామని ఇచ్చిన హామీ ఓట్లను చాలామేరకు మలుపు తిప్పింది. ప్రజాస్వామిక వాదుల, తెలంగాణ ఉద్యమ కారుల నిరంతర కృషి కాంగ్రెస్ కు తోడై నిలిచింది. కేసిఆర్ అధికారంలోకి రావడంతోనే అందరికన్నా ఎక్కువగా పోలీసు నియామకాలు చేశారు. ప్రగతి భవన్లో బుల్లెట్ ప్రూఫ్ అద్దాలు పెట్టించారు. ఇవి వారు భవిష్యత్తులో పోలీసులమీద ఆధారపడి పరిపాలన చేయాలనుకున్నారని స్పష్టం చేశాయి. నిజానికి కేసిఆర్ కు పరిపాలన రాదు. ఎన్నుకున్న ప్రజలకు అందుబాటులో లేని ముఖ్యమంత్రి మనకెందుకు. ? సచివాయం రాకుండా ప్రజలకు ప్రజా ప్రతినిధులకు దొరకకుండా ఇంటికాడ నుంచి, ఫామ్ హౌజ్ నుండి పరిపాలించడం అన్నిటికన్నా పెద్ద లోపం. దీన్ని లోపం అనడం కన్నా మానసిక రోగం అని చెప్పడం సరైనది. ఈ మాట ఇప్పుడు ఓడినవారు అధికారంలో ఉన్నప్పుడు చేసిన కృషి గురించి ప్రత్యేకంగా చెప్పుకోనవసరం లేదు. వాళు ళ ప్రజలకోసం కృషి చేశారు కనుకే ఇంతకాలం ప్రజలు గెలిపించారు. ఎంత కృషి చేశారో స్వయంగా నేనే వందకు పైగా వ్యాసాలు, ఐదు పుస్తకాలు ప్రచురించాను. ఏమి చేయలేదో, ఎక్కడ పొరపాట్లు చేశారో కూడా యాభైకి పైగా వ్యాసాలు రాశాను. కేసిఆర్ కు స్వయంగా పలు సూచనలు చేశాను. గురువుగా (గురువు అనే మాట నచ్చనివారికి సలహాదారుడిగా ) చెప్పడం నా ధర్మం. స్వీకరించడం, స్వీకరించకపోవడం వారి ఇష్టం. వారి ఇష్టప్రకారమే నడిచారు. నేను పెట్టిన ప్రతి వాట్సప్, ప్రతి వ్యాసం కేసిఆర్ కు కేటిఆర్ కు వినోద్ కు వారి సిబ్బందికి వెంటది వెంట ఫార్వర్డ్ చేశాను.వారు మారదలుచుకున్న మేరకు మారారు. మారాల్సినంతగా మారలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బిఎస్ రాములు, సామాజిక తత్వ వేత్త, శతాధిక గ్రంధకర్త, బీసీ కమిషన్ తొలి చైర్మన్ 8331 966 987**

## ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన జగిత్యాల టిజెఎస్ నాయకులు



**జగిత్యాల డిసెంబర్ 05 (ప్రజామంటలు):** ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమాల రథసారథి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ను జగిత్యాల జిల్లా టిజెఎస్ నాయకులు మంగళ వారం హైదరాబాద్ వెళ్లి కలిశారు. టిజెఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జ్ కంతి మోహన్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కేశపాక తరుణ్, నాయకులు గోగుల రాజు తదితరులు మంగళ వారం హైదరాబాద్ వెళ్లి ఆచార్య కోదండరాంను కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో సాధించిన ఎన్నికల ఫలితాల దృష్ట్యా కోదండరామ్ ను వారు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జన సమితి సంపూర్ణ మద్దతుతో అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలపై, కొన్ని చోట్ల ఓటమికి గల కారణాలపై కూలంకషంగా వారు చర్చించారు. నూతన ప్రభుత్వ ఏర్పాటు విధానం, టిజెఎస్ పక్షాన ప్రభుత్వ దృష్టికి తీసుకెల్లాల్సిన ప్రజా సమస్యలను, అమరవీరుల త్యాగాలు, ఉద్యమ కారుల గుర్తింపు తదితర విషయాలపై చర్చించారు. రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలు, తెలంగాణ జన సమితి పాత్రపై కూడా వారు మాట్లాడారు.

# క్యాడర్ ను పట్టించుకోని వొడితల ప్రణవ్

# "చేయి" జారిన హుజురాబాద్

### ఓటమికి క్యాడర్ సహకరించక పోవడమే ప్రధాన కారణం

**జమ్మికుంట డిసెంబర్ 05 (ప్రజామంటలు):** రాష్ట్రంలో కాంగ్రెస్ గాలివీస్తున్నప్పటికీ, రేవంత్ రెడ్డి క్రెజ్ కొనసాగుతున్నప్పటికి హుజురాబాద్ నియోజకవర్గం లో మాత్రం కాంగ్రెస్ పార్టీ ఓటమికి క్యాడర్ సమన్వయ లోపం అని చెప్పుకోవచ్చు. వాస్తవానికి వడితల ప్రణవ్ ఎలక్షన్ కు నెల రోజుల ముందు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. అప్పటివరకు హుజురాబాద్ నియోజవర్గంలో కాంగ్రెస్ కు బలమైన నాయకుడు లేక క్యాడర్ విచ్చలవిడిగా ఉన్నటువంటి పరిస్థితి. వడితల ప్రణవ్ చేరికతో కాంగ్రెస్ కు మంచి బలం చేకూరినట్లుగా క్యాడర్ సంతోష పడింది. చేరిన దగ్గర నుండి పాత క్యాడర్ను నమ్మక, వారితో సమన్వయం చేసుకోలేక తక్కువ సమయంలోనే ఎన్నికల రంగంలో దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఉప ఎన్నిక తో పోల్చుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్లు 52461 దాదాపు గెలుపుకు దగ్గర వచ్చినటువంటి పరిస్థితి ఉన్నది. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఉన్నటువంటి పాత క్యాడర్ను, వీరికి తోడు కొత్త క్యాడర్ను జమ



చేసి కలుపుకొని పోయినట్లయితే విజయ పతాకం ఎగరేసే అవకాశాలు ఉన్నట్లుగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నటువంటి విషయం. వాస్తవానికి పది సంవత్సరాలు ప్రభుత్వ పాలనలో విసిగి చెందిన ప్రజలు ఆల్టర్నేటివ్ కాంగ్రెస్ వైపు చూసిన పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నది. ఇటువంటి అనుకూల పరిస్థితులలో కాంగ్రెస్ క్యాడర్ను సమన్వయం చేసుకోలేక గెలిచే సీటును కోల్పోయినట్లుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి హుజురాబాద్ నియోజకవర్గం లో వడితలా ఫ్యామిలీకి మంచి పేరు ప్రతిష్టలు ఉన్నవి , దీనికి తోడు కాంగ్రెస్ గాలి విస్తూన్నది, దీనికి తోడు వడతల ఫ్యామిలీకి ఆర్థిక బలం కూడా ఉన్నది, అలాగే రాజకీయ అనుభవం కూడా ఉన్నది, ఇవి అన్ని ఉన్నప్పటికీ గెలుపుకు దగ్గరగా వచ్చి పరాజయం కావడం అనేది ఇక్కడ జీర్ణించుకోలేని విషయంగా హార్డ్ కోర్ కాంగ్రెస్ కార్యకర్తలు చెబుతున్న విషయం. దీనంతటికీ ప్రధాన కారణం పాత క్యాడర్ను పూర్తిస్థాయిలో నమ్మక వారికి ఎటువంటి బాధ్యతలు అప్ప చెప్పక చేజేతులారా నియోజకవర్గాన్ని కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికయినా వొడితల ప్రణవ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున ఏదైనా కార్పొరేషన్ పదవి లేదా ఎమ్మెల్సీ తీసుకొని నియోజకవర్గ వ్యాప్తంగా క్యాడర్ కు, ప్రజలందరికీ అందుబాటులో ఉన్నట్లయితే రానున్న రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి అవకాశం ఉన్నట్లుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్ డిసెంబర్ 05 (ప్రజామంటలు):** మేడ్చల్ జిల్లా కీసరలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంగళవారం ఉదయం కీసర పరిధిలో వేగంగా దూసుకొచ్చిన ఓ లారీ, ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న ఇద్దరు యువకులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన యువకులను చేర్యాలకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



## కేసీఆర్ శకం ముగిసింది

### ఎంపి ధర్మపురి అర్వింద్



**హైదరాబాద్ డిసెంబర్ 05 (ప్రజామంటలు):** తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ శకం ముగిసిందని బీజేపీ ఎంపీ అర్వింద్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో ఆధరణ తగ్గిపోతుందని అన్నారు. రాబోయే రోజుల్లో తమ పార్టీ గ్రాఫ్ మరింత పెరుగుతుందని చెప్పారు. ఇకపై కాంగ్రెస్–బీజేపీ మధ్యే ప్రధానంగా పోటీ ఉంటుందని తెలిపారు. తమ పార్టీ హైకమాండ్ ఓటమికి కారణాలేంటో విశ్లేషించుకోవాలని సూచించారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ అర్వింద్ ప్రశంసలు కురిపించారు. "రేవంత్ గెలుపు, ఓటములు చూసిన నేత. కిందిస్థాయి నుంచి ఎదిగి వచ్చారు. ఆయన సారథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో మార్పు వస్తుందని భావిస్తున్నా. హుందాతనం పెంచి దాడుల సంస్కృతికి ఫుల్ స్టాప్ పెట్టాలి. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటనే ప్రచారం మమ్మల్ని దెబ్బతీసింది. లిక్కర్ స్కాం వ్యవహారం కూడా కారణమే" అని అభిప్రాయపడ్డారు.

## కొండగట్టు అంజన్న ఆలయ ధర్మకర్త రాజీనామా



**జగిత్యాల డిసెంబర్ 05 (ప్రజామంటలు):** కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్త మల్యాల మం. రామన్నపేట గ్రామానికి చెందిన పోచమల్ల ప్రవీణ్ తన ధర్మకర్త పదవికి రాజీనామా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పడిన ఆలయ ధర్మకర్త పదవిని కాంగ్రెస్ పార్టీ హయాంలో తాను కొనసాగించడం సమంజసం కాదని రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. ఆలయ ఈవో టంకశాల వెంకటేశ్ ను కలిసి ఆయన రాజీనామా పత్రాన్ని అందజేశారు.

## ధర్మపురి నయోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు

### అడ్లూరి కాంతాకుమారి లక్ష్మణ్



**ధర్మపురి డిసెంబర్ 05 (ప్రజామంటలు):** అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా నా భర్త, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను భారీ ఓట్ల మెజార్టీతో గెలిపించిన ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు, తల్లులకు, అక్కలు చెల్లెళ్లకు, అన్నదమ్ములకు, రైతాంగానికి, యువతీ యువకులకు అడ్లూరి కాంత కుమారి కృతజ్ఞతలు తెలిపారు. మీ రుణం మేము ఈ జీవితాంతం తీర్చుకోలేనిదని అనుక్షణం ధర్మపురి నియోజకవర్గ ప్రజానీకానికి సేవలు చేస్తామని ఆమె తెలిపారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయముకు విరాళం అందజేసిన దాతలు



**కొడిమ్యాల డిసెంబర్ 05 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో పునః నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కొడిమ్యల మండల కేంద్రనికి చెందిన గడ్డం జీవన్ రెడ్డి – సునీత (మాజీ ఉప సర్పంచ్) కుమారుడు హిమాన్స్ కూతురు ధృతి మాతృశ్రీ సత్తమ్మల కుటుంబం గడ్డం జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆలయ నిర్మాణానికి " శాశ్వత చందా దారులు" గా 25,116 (ఇరవై అయిదు వేల ఒక వంద పదహారు) ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేసి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతల కుటుంబానికి గ్రామస్తుల తరఫున నిర్మాణ కమిటీ తరపున భక్తుల తరపున ప్రత్యేక ధన్యవాదములు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మైనారిటీ హక్కుల సంస్థ జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా ఎండీ ముజహిద్



**కోరుట్ల డిసెంబర్ 05 (ప్రజామంటలు):** యునైటెడ్ ముస్లిం మైనార్టీ హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ తాజుద్దీన్ మరియు రాష్ట్ర స్టేట్ జర్నల్ సెక్రెటరీ షేక్ చాంద్ పాషా. మహమ్మద్ ముజాహిద్ ను జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేశారు మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ.... నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ తాజొద్దిన్ మరియు రాష్ట్ర స్టేట్ జనరల్ సెక్రెటరీ షేక్ చాంద్ పాషా కు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో యునైటెడ్ ముస్లిం మైనారిటీ హక్కుల సంస్థ కు బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అదేవిధంగా జగిత్యాల జిల్లా మైనార్టీ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని తెలియజేశారు. జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ముస్లింలకు ప్రభుత్వ చేపట్టిన పథకాలు అందలేదు దాని గురించి పోరాడుతామని మహమ్మద్ ముజాహిద్ అన్నారు. జగిత్యాల జిల్లా మైనార్టీ రిపోర్టర్లకు డబల్ బెడ్ రూమ్లను పోయిన ప్రభుత్వం ఇవ్వలేదు వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మైనార్టీ రిపోర్టర్లకు న్యాయం చేస్తానని చెప్పినారు. అదేవిధంగా మైనార్టీ లోన్లు పోయిన ప్రభుత్వం ఇవ్వలేదు వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకుపోతానని చెప్పారు. జగిత్యాల జిల్లాలో మైనార్టీ ముస్లిం ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఏ సమస్య వచ్చినా యునైటెడ్ ముస్లిం మైనార్టీ హక్కుల సంస్థ 24 గంటలు ఎల్లవేళలా సేవ చేస్తానని మరియు వాళ్ళ హక్కుల కోసం పోరాడతారని తెలియజేశారు. ఈ ఆర్గనైజేషన్లో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ప్రజలు భారీగా చేరాలని మహమ్మద్ ముజాహిద్ మనవి చేశారు.

## ఆరోగ్యానికి మిల్లెట్స్ ఎంతో అవసరం

### సర్దార్ పటేల్ కాలేజీలో మిల్లెట్స్ అవేర్నెస్

### మిల్లెట్స్ తో వంటకాలు చేసిన ఎన్.సీ.సీ. కేడెట్స్




**సికింద్రాబాద్ డిసెంబర్ 05 (ప్రజామంటలు):** ప్రతి ఒక్కరు తమ రోజు వారీ ఆహారంలో మిల్లెట్స్ (చిరుధాన్యాలు) ను తీసుకోవాలని, మిల్లెట్స్ ఆరోగ్యానికి ఎంతో మంచివని సర్దార్ పటేల్ డిగ్రీ, పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ డా.ఎన్.హేమలత అన్నారు. మిల్లెట్స్ వినియోగంపై మంగళవారం పద్మారావునగర్ లోని సర్దార్ పటేల్ కాలేజీలో స్టూడెంట్స్ కు ఎన్.సీ.సీ ఆధ్వర్యంలో అవేర్నెస్ నిర్వహించారు. ప్రపంచంలోనే ఎక్కువగా మిల్లెట్స్ ను పండించే మన దేశంలో వీటి అవశ్యకతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడే మిల్లెట్స్ ప్రాముఖ్యతను గుర్తించి అంతర్జాతీయంగా ఈ 2023 సంవత్సరాన్ని మిల్లెట్స్ ఇయర్ గా ప్రకటించారని తెలిపారు. మిల్లెట్స్ అవసరంపై రూపొందించిన వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎన్.సీ.సీ కేడెట్స్ స్వయంగా మిల్లెట్స్ తో తయారుచేసిన వివిద రకాల వంటకాలను ప్రదర్శించారు. మిల్లెట్స్ ఆహార వంటకాలను అవేర్నేస్ కార్యక్రమానికి వచ్చిన అతిథులు ఆస్వాదించి, ఎన్.సీ.సీ కేడెట్స్ ను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అమర్ నాథ్ శర్మ, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.నీలిమా, బోటనీ, న్యూట్రిషన్ హెడ్ రజని, ఏఎన్వో లెఫ్టినెంట్ బి.జ్యోత్స్న, పీఐ స్టాఫ్ సీహెచ్ఎమ్ బారల్ నర్పత్ సింగ్, కాలేజీ సిబ్బంది, 80 మంది ఎన్.సీ.సీ. క్యాడెట్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పెళ్లి రోజు సందర్బంగా అన్నదానం





**కోరుట్ల డిసెంబర్ 05 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే విద్యావంతులు ప్రముఖ వైద్యులుగా విశిష్ట సేవలందించి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టి కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరి ఆధార అభిమానాలు అందుకొని మొదటి ప్రయత్నంలోనే శాసన సభ్యులుగా ఎన్నికైన. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ దీప్తి పెళ్లి రోజు సందర్భంగా మరో శబరిమలైగా పేరొందిన కోరుట్ల అయ్యప్పస్వామి దేవాలయంలో సుమారు 600 మందికి పైగా అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన కోరుట్ల భార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బైరి విజయ్ మాట్లాడుతూ.... మన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దీప్తి పెళ్లి రోజు సందర్భంగా కల్వకుంట్ల సంజయ్ పై అభిమానంతో వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి కోరుట్ల నియోజక వర్గ ప్రజలకు సేవ చేయాలని అట్టి ప్రయత్నంలో భగవంతుని ఆశీర్వాదాలు ఉండాలని కోరుట్ల ప్రజలకు విద్యావంతులు అయిన కల్వకుంట్ల సంజయ్ ఎమ్మెల్యేగా గెలవడం ఎంతో హర్షించదగిన విషయం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో అడ్వకేట్ గంద్ర ప్రవీణ్ రావు, అయ్యప్ప దేవాలయం శాశ్వత గౌరవాధ్యక్షులు చిద్రల నారాయణ గురు స్వామి, గంద్ర రాజేంద్ర రావు గురు స్వామి, దుబాయ్ శ్రీనివాస్ స్వామి, నీలి శ్రీనివాస్ స్వామి, శ్రీపతి రమేష్ స్వామి, గ్యాద సాయిస్వామి, క్యాతం ప్రసాద్ స్వామి మరియు అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు నాణ్యమైన నేల అందించాలి

### ప్రపంచ నేల దినోత్సవ వేడుకలు

### జమ్మికుంట కెవికె లో అవగాహన సదస్సు







**జమ్మికుంట డిసెంబర్ 05 (ప్రజామంటలు)**: ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు, వ్యవసాయ అధ్యయన విద్యార్థులకు, పెస్టిసైడ్స్ షాప్స్ డీలర్లకి, సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రంలోని ఏర్పాటు చేసిన ప్రపంచ నేల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ సి చేరాలు మాజీ పరిశోధన సంచాలకులు వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ వారు మాట్లాడుతూ నేల ఆరోగ్యం కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మన భవిష్యత్ తరాలు పూర్తి ఆరోగ్యంగా ఉండాలంటే నేల బాగుండాలని, ప్రస్తుత వాతావరణం అనుకూలంగా ఉండాలన్న సేంద్రియ పద్ధతులను పాటించాలని కోరారు. అతిథులు డాక్టర్ శ్రీనివాస్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత సంకల్పించుకుంటే సాధ్యం కానిది ఏది లేదని సేంద్రియ విధానాలు అవలంబించుకొని దేశ భవిష్యత్తును కాపాడాలని సహజ వనరులను జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి పరిపాటి విజయ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నీళ్లలో కర్బన శాతాన్ని ఏ విధంగా పెంచాలి, పెంచడం వలన కలిగే లాభాలను వివరిస్తూ ఆరోగ్యవంతమైన నేలను భవిష్యత్ తరాలకు ఇవ్వాలని ప్రతి ఒక్కరు సేంద్రియ వ్యవసాయం వైపు మల్లాలని, రసాయనిక ఎరువులు వాడుతూ భూమిలో ఉన్నటువంటి సారాన్ని దెబ్బతీయకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రియదర్శిని ప్రాజెక్టు డైరెక్టర్ ఆత్మ కరీంనగర్ వారు మాట్లాడుతూ రైతులు మాత్రమే కాకుండా నేలపై జీవించి ఉండే వారందరూ ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని సూచించారు. కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేల ఆరోగ్యం బాగుంటేనే మనిషి ఆరోగ్యం బాగుంటుందని, భూమాతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా కాపాడుకోవాలని భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం ఇవ్వాలని కోరారు. అనంతరం సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ నేల పరీక్షలకు తక్కువ సమయంలో ఉపయోగపడే కిట్టు ఏ విధంగా పనిచేస్తుందో ఏ విధంగా భూసార పరీక్షలు చేసుకోవాలో హాజరైన రైతులకు మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారందరితో నేల దినోత్సవం సందర్భంగా అందరితో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమానికి మహిళా రైతులు, డీలర్స్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, సుమారుగా 150 మంది పాల్గొన్నారు. వీరితోపాటు కేవీకే శాస్త్రవేత్తలు సిబ్బంది పాల్గొన్నారు.



# పార్లమెంట్‌లో ప్లకార్డుల ప్రదర్శన నిషేధం

**ఎవరైనా అలాచేస్తే చర్యలు తీసుకుంటాం**

**ఎంపిలను హెచ్చరించిన స్పీకర్ ఓంబిర్లా**



**న్యూఢిల్లీ,డిసెబర్5:** లోక్‌సభలో ప్లకార్డులు తీసుకుని రావొద్దని.. సభలో గౌరవం, క్రమశిక్షణను కొనసాగించాల్సిన అవసరం ఉందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంపీలకు హెచ్చరిక జారీ చేశారు. ప్లకార్డులు సరికాదన్నారు. ఇది పార్లమెంట్రీ వ్యవహారాలకు తగదన్నారు. ఒకవేళ ఎవరైనా ప్లకార్డులు తీసుకొస్తే మాత్రం.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. తనపై కించపరిచే వ్యాఖ్యలు చేసినందుకు బీజేపీ ఎంపీ రమేశ్ బిధురిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. బీఎస్పీ సభ్యుడు డానిష్ అలీ పార్లమెంట్ ఎదుట ప్లకార్డు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే.. స్పీకర్ ఓంబిర్లా ఎంపీలను ఈ మేరకు హెచ్చరించారు. సోమవారం డానిష్ అలీ తన మెడకు ప్లకార్డు వేలాడదీసుకుని పార్లమెంట్ బయట నిరసన వ్యక్తం చేశారు. తనని బీజేపీ ఎంపీ రమేశ్ బిధురి కించపరిచే వ్యాఖ్యలు చేశారని.. అగౌరవ పరిచారని అందులో రాసి ఉంది. కాబట్టి.. ఆయనపై చర్యలు తీసుకొని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి స్పీకర్ ఓంబిర్లా దృష్టికి తీసుకెళ్లాలి. ప్లకార్డును తొలగించాలని డానిష్ అలీని సూచించాలని ఆయన అభ్యర్థించారు. ఈ నేపథ్యంలోనే స్పీకర్ ఓంబిర్లా స్పందిస్తూ.. సోమవారం జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ మీటింగ్‌లో కొత్త పార్లమెంట్ హాస్‌లో ప్లకార్డులు తీసుకురాబోమని పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. పార్లమెంట్‌లో గౌరవం, క్రమశిక్షణ పాటించాలని అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ ప్లకార్డులు తీసుకొస్తే.. ఆ ఎంపీలపై చర్యలు తీసుకుంటా అని ఓంబిర్లా చెప్పుకొచ్చారు. ప్లకార్డులతో సభకు రావడం పార్లమెంటరీ నిబంధనలకు విరుద్ధమని, బీఎస్పీ ఎంపీ డానిష్ అలీని వెంటనే సభ నుంచి బయటకు వెళ్లాలని స్పీకర్ ఓం బిర్లా సూచించారు. సభ నిబంధనలను ఉల్లంఘించవద్దని ప్రతి సభ్యునికీ విజ్ఞప్తి చేశారు. అందరూ సంయమనం కొనసాగించాలని, సానుకూల మనస్సుతో రావాలని ఆశిస్తున్నానని చెప్పారు. అయితే.. స్పీకర్ మాటల్ని పట్టించుకోకుండా రమేష్ బిధూరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డానిష్ అలీ తన నిరసనలను కొనసాగించారు. దీంతో స్పీకర్ సహనం కోల్పోయారు. ప్లకార్డులతో సభకు రావడానికి ఎవరినీ అనుమతించనని తెగేసి చెప్పారు. అనంతరం సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

## ఉద్యమనేత పొన్నంకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

**కాంగ్రెస్ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్**



**భీమదేవరపల్లి నవంబర్ 05 (ప్రజామంటలు):** విద్యార్థి దశ నుండి పొన్నం ప్రభాకర్ అంచలంచెలుగా ఎదిగి మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడిగా, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా సేవలు అందించారని దళిత నాయకులు చెప్యాల ప్రకాష్, పచ్చునూరి కరుణాకర్ వేరువేరు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టే సమయంలో పెప్పర్ స్ప్రేకు గురయ్యారు. నాటి నుంచి నేటి వరకు టిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు సాగిస్తూ వచ్చినా పొన్నం ప్రభాకర్ కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూముల సదానందం, తాళ్లపల్లి ఐలయ్య, చుంచు రమేష్, పొందూరు ఎల్లయ్య, ఆకునూరి వెంకటరాజం, జాల రవి, బొల్లంపల్లి ప్రసాద్, పాషా, తాళ్లపల్లి సదానందం గౌడ్, ఎల్కపల్లి శ్రీనివాస్, చాగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**హుజురాబాద్ డిసెంబర్ 05 (ప్రజామంటలు):** హుజురాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు రెండవ విడత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు హుజురాబాద్ మండల విద్యాధికారి కేతిరి వెంకట నరసింహారెడ్డి తెలిపారు. హుజురాబాద్ మండలంలోని 50 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థిని విద్యార్థుల కోసం రెండో విడత పాఠ్యపుస్తకాలు 6048 పదవ తరగతి విద్యార్థుల కోసం అభ్యాస దీపిక పుస్తకాలు 1148 ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాలను మండలంలోని 30 ప్రాథమిక పాఠశాలలకు, 7 ప్రాథమికోన్నత పాఠశాలలకు, 18 ఉన్నత పాఠశాలలకు రెండు రోజుల్లో సరఫరా పూర్తి అవుతుందని ఆయన తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సిఆర్పిలు గూండా రాజిరెడ్డి, రంగు దామోదరచారి, రవిబాబు, సుధామన్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎపిలో పంచాయితీ నిధుల దుర్వినయోగం

**జీరో అవర్‌లో ప్రస్తావించిన ఎంపి రఘురామ**

న్యూఢిల్లీ,డిసెబర్5(ఆర్ఎన్ఎ): ఎపిలో పంచాయితీ నిధుల దుర్వినయోగంపై చర్యలు తీసుకోవాలని లోక్‌సభలో పంచాయతీ నిధుల మళ్లింపుపై జగన్ ప్రభుత్వాన్ని వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణమ రాజు ప్రశ్నించారు. ఏపీలో గ్రామస్వరాజ్యానికి జగన్ ప్రభుత్వం తూట్లు పొడిచింది. లోక్‌సభలో జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.569కోట్లలో ఒక్క పైసా కూడా పంచాయతీలకు వెళ్లలేదని ఎంపీ రఘురామ అన్నారు. 10 రోజుల్లో నిధులను విడుదల చేయాలని కేంద్రం ఆదేశించినా గత మూడు నెలల్లో ఒక్క పైసా కూడా ఇవ్వలేదని చెప్పారు. వలంటీర్ వ్యవస్థ వల్ల కూడా పంచాయతీలకు తీరని నష్టం జరుగుతుందన్నారు. వలంటీర్ వ్యవస్థపై కేంద్రం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘురామ కోరారు.

## జీవన్ రెడ్డికి కేబినేట్లో చోటు..

**ఎమ్మెల్సీ కోటాలో ఛాన్స్..**

**జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 05 (ప్రజామంటలు):**



కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కాంగ్రెసు సీనియర్ నాయకులు తాటిపర్తి జీవన్ రెడ్డికి కొత్తగా తెలంగాణలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ లో చోటు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. జగిత్యాల నుండి ఎమ్మెల్యే గా పోటీచేసి పరాజయం పొందినప్పటికి ఎమ్మెల్సీ 2025 వరకు పదవీకాలం ఉండడంతో పాటు ప్రతి అంశంలోను పట్టు కలిగి ఉండడం, రాజకీయ అనుభవం,పార్టీకి ప్రతికూల పరిస్థితుల్లోనూ, బిఆర్ఎస్ ప్రభంజనం విచినా తట్టుకుని 2014 లో జగిత్యాల ఎమ్మెల్యే గా ఎన్నికై ఉత్తర తెలంగాణ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠతకు పాటుపడ్డారు. గతంలో కేసీఆర్ పై రెండు సార్లు కరీంనగర్ ఎంపీగా కాంగ్రెసు అధిష్టానం ధీటైన అభ్యర్థిగా జీవన్ రెడ్డిని పోటీలో ధీపింది. రెండు సార్లు మంత్రిగా, ఆరు సార్లు ఎమ్మెల్యే గా, ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న జీవన్ రెడ్డి అవసరాన్ని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి మంచి పోర్టుఫోలియో కట్టబెడుతారనే ప్రచారం జరుగుతోంది. ధర్మపురి, చొప్పదండి, వేములవాడ ఎమ్మెల్యేలుగా గెలుపొందదానికి జీవన్ రెడ్డి కృషి మారువలేనిదని కార్యకర్తలు, నాయకులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ప్రతిపక్షాలను ఎదుర్కోవడంలో జీవన్ రెడ్డి సరైన నాయకుడన్న పేరుంది. వీటన్నిటితో పాటు, రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్, కరీంనగర్ పార్లమెంట్ స్థానాల్లో పార్టీని, అభ్యర్థుల గెలుపుకోసం పాటుపడే సమర్థ నాయకుడని భావించి, ఓటమి చెందినప్పటికి ఎమ్మెల్సీ కోటలో జీవన్ రెడ్డికి మంత్రి పదవిలోకి తీసుకుంటారని కాంగ్రెస్ వర్గాల్లో చర్చజోరుగా సాగుతోంది.

## చిత్తూరు జిల్లాలో మిచౌంగ్ తుఫాను భీభత్సం

**భారీ వర్ష్యాలతో పొంగుతున్న వాగులు**

**చిత్తూరు,డిసెబర్5:** చిత్తూరు జిల్లా తూర్పు మండలాల్లో మిచౌంగ్ తుఫాను భీభత్సం సృష్టిస్తోంది. ఎస్ఆర్ పురం, కార్వేటినగం, గంగాధర నెల్లూరు మండలాల్లో వర్షానికి వాగులు పొంగిపొర్లుతున్నాయి. సుమారు 15 గ్రామాలకుపైగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎన్టీఆర్ జలాశయంలో రెండు గేట్ల ద్వారా నీటిని బయటకు విడుదల చేశారు. కృష్ణాపురం జలాశయంలో ఒక గేటు ద్వారా అధికారులు నీటిని బయటకు విడుదల చేస్తున్నారు. చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ంగాధర నెల్లూరు మండల పరివాహక ప్రాంతమైన నీవానదిలో వరద ప్రవాహం ఉధృతి అధికంగా ఉంది. రహదారి కొట్టుకుపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎన్ఆర్ పేటకు వెళ్లే రహదారి వరదప్రవాహానికి కొట్టుకుపోవడంతో పలు గ్రామాల ప్రజలుకు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. వర్షాలకు వరి, ఇతర పంటలు నీట మునిగాయి. జిల్లా పడమటి మండలాల్లో జడి వానకు పొలాల్లోనే వరి మగ్గి మొలకెత్తుతుండంతో రైతన్నకు అపార నష్టం వాటిల్లింది.

## జైపూర్‌లో దారుణ హత్య

**రాజ్‌పుత్ కర్నిసేన అధ్యక్షుడిపై కాల్పులు**

**ఆస్పత్రికి తరలిస్తుండగా సుఖ్‌దేవ్ సింగ్ గోగామోడీ మృతి**

**జైపూర్,డిసెబర్5:** రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ని సేన అధ్యక్షుడు సుఖ్‌దేవ్ సింగ్ గోగామోడీని దుండగులు కాల్చిచంపారు. దుండగులు ఆయన ఇంట్లోకి చొరబడి ఆయనపై కాల్పులు జరిపినట్టు ప్రాథమిక సమాచారం. తీవ్రంగా గాయపడిన ఆయనను ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు, సీనియర్ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. సుఖదేవ్ సింగ్‌ను చంపుతామంటూ గతంలో లారెన్స్ విష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన సంపత్ నెహ్రూ నుంచి పోలీసులకు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఘటన జరిగిన వెంటనే భారీగా పోలీసులు బలగాలను శ్యామ్‌నగర్ ప్రాంతంలో మోహరించారు. అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. గన్‌మెన్ నరేంద్రపై కూడా దుండగులు కాల్పులు జరిపినట్టు చెబుతున్నారు. అయితే సుఖ్‌దేవ్ సింగ్‌పై అగంతకులు ఎన్ని రౌండ్లు కాల్పులు జరిపారనేది తెలియాల్సి ఉంది. రాష్ట్రీయ కర్ని సేనతో చాలాకాలంగా సుఖ్‌దేవ్ సింగ్‌కు అనుబంధం ఉంది. కొద్దికాలం క్రితం కర్నిసేనతో విభేదాలు రావడంతో ఆయన రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ని సేన పేరుతో మరో సంస్థను ఏర్పాటు చేశారు. బాలీవుడ్ చిత్రం పద్మావత్, గ్యాంగ్‌స్టర్ ఆనంద్ పాల్ ఎన్‌కౌంటర్ కేసు తర్వాత రాజస్థాన్‌లో జరిగిన పలు ధర్నాలతో ఆయన పేరు బాగా ప్రచారంలోకి వచ్చింది. ఈ అంశాలకు సంబంధించిన పలు వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. మరోవైపు, సుఖ్‌దేవ్ సింగ్ గోగామేడిని ఆగంతకులు కాల్చిచంపిన ఘటనపై కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని పోలీస్ కమిషనర్‌ను కోరినట్టు చెప్పారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, బీజేపీ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టగానే రాష్ట్రాన్ని నేరాల నుంచి విముక్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. సుఖ్‌దేవ్ సింగ్ ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు భగవంతుడు ఆత్మనిబ్బరం కలిగించాలని కోరుకుంటున్నట్టు ఆయన ట్వీట్ చేశారు.

## సమర్థవంతమైన విధుల ద్వారానే అద్భుత ఫలితాలు

**ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**జగిత్యాల డిసెంబర్ 05 (ప్రజామంటలు):** జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది యొక్క కృషి అభినందనీయమని జిల్లా ఎస్పీ అన్నారు. స్థానిక సుమంగళి గార్డెన్ జిల్లా పోలీసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజు నుండి కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికారుల, సిబ్బంది క్రమశిక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించడం వల్లే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందిన్నారు. అవసరమైన ప్రదేశాల్లో చెక్ పోస్టు ఏర్పాటు చేసే తనిఖీ లు చేయడం ద్వారా అన్ని రకాల అక్రమ తరలింపులు అడ్డుకోవడం సాధ్యమైందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో విధుల ను మరింత సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించిన బిఎస్ ఎఫ్ అధికారులను జిల్లా ఎస్పీ శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్ రావు, భీమ్ రావు, జనార్ధన్ రెడ్డి, డిఎస్పి లు రవీంద్ర కుమార్, వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి, డి.వి. రంగా రెడ్డి, సి.ఐ. లు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, బిఎస్ఎఫ్ అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్, ఛత్తీస్గడ్, రాజస్థాన్ మూడు రాష్ట్రాలలో బిజెపి విజయం

**భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో సంబరాలు**




**జగిత్యాల డిసెంబర్ 05 (ప్రజామంటలు):** మధ్యప్రదేశ్, ఛత్తీస్గడ్, రాజస్థాన్ లలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం పట్ల భారత్ సురక్ష సమితిలో మంగళవారం స్థానిక తైసిల్ చౌరస్తాలో టాపసును పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారత్ సురక్ష సమితి నాయకులు మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మూడు రాష్ట్రాలలో ఘనవిజయం సాధించిందని రానున్న పార్లమెంటు ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సిఎస్ రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, బాసెట్టి ప్రభాకర్, మోటకడి మోహన్ రెడ్డి, లింగాల శ్రీకాంత్ రావు, మదిషెట్టి మల్లేశం, బాశెట్టి ధుబ్బరాజం, గాదాసు భూమన్న, నరేందుల శ్రీనివాస్, లక్ష్మా రెడ్డి, చుక్క అశోక్, ఎడమల వెంకన్న, సంపత్ రావు, బొగా దేవాన్న, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, కొట్టకుండ బాలన్నా, రాములు, సిరిపురం గంగారాం, కొండల్ రావు,బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ వర్షాలతో జాగ్రత్త

**అధికారులతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్**

**హైదరాబాద్,డిసెబర్5:** మిగ్‌జాం తుపాను కారణంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తోన్న కారణంగా అప్రమత్తంగా ఉండాలని అధికారులను సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు ఐఎండీ ప్రకటించింది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అప్రమత్తమయ్యారు. వర్షాల దృష్ట్యా ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సీఎస్ సూచించారు. పూర్తిగా నిండిన చెరువులకు గండ్లు పడకుండా చూడాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. భద్రాద్రి, ములుగు జిల్లాలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నామని తెలిపారు. కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి, వరద నివారణ చర్యలు తీసుకోవాలని సీఎస్ శాంతి కుమారి ఆదేశించారు.

## నామినేటెడ్ పదవులకు కొనసాగుతున్న రాజీనామాలు

**చింతా ప్రభాకర్, రావుల శ్రీధర్ రెడ్డిలు రాజీనామా**

**హైదరాబాద్,డిసెబర్5:** తెలంగాణలో నామినేటెడ్ పదవులకు రాజీనామాలు కొనసాగుతున్నాయి. తాజాగా రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి మంగళవారం చింతా ప్రభాకర్ రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపారు. మొన్నటి ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా చింతా ప్రభాకర్ గెలుపొందారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు కార్పొరేషన్ల చైర్మన్లు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర విద్యా, సంక్షేమం మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవికి రావుల శ్రీధర్ రెడ్డి రాజీనామా చేశారు. మంగళవారం తన రాజీనామా లేఖను చీఫ్ సెక్రటరీ శాంతికుమారికి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 21 నెలలు పాటు టీఎస్ఈడబ్ల్యూఐడీసీ సంస్థ ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండేళ్లలో రాష్ట్రంలో అనేక విద్యాలయాలు, సంక్షేమ భవనాల నిర్మాణాలను భవిష్యత్ తరాలకు అందించడంలో సంస్థ ద్వారా చేసిన కృషి ఒక మంచి అనుభూతిని మిగిల్చిందన్నారు. అలాగే పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అన్ని సదుపాయాల నడుమ అందించాలనే సంకల్పంతో పుట్టిన కేసీఆర్ మానసపుత్రిక మన ఊరు –మన బడి కార్యక్రమంలో భాగంగా వాటి పనుల పర్యవేక్షణ కోసం జిల్లాల పర్యటనలో జిల్లా స్థాయి ఉన్నతాధికారుల నుంచి మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి పనిచేయడం ఒక మంచి అనుభవాన్ని మిగిల్చిందన్నారు. విధి నిర్వాహణలో తనకి అండగా ఉన్న కేటీఆర్ హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

prajamantalau daily pages (06-12)_times of varha main (13-2).qxd 12/6/2023 6:39 AM Page 6



# కోహ్లీని కెప్టెన్సీ నుంచి నేను తప్పించలేదు



టీమిండియా రన్ మిషిన్ విరాట్ కోహ్లి కెప్టెన్సీ ఎడిసోడ్‌పై బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. కోహ్లిని తాను సారథ్య బాధ్యతల నుంచి తప్పించలేదని దాదా మరోసారి క్లారిటీ ఇచ్చారు. విరాట్ టీ20 కెప్టెన్సీ నుంచి తప్పుకుంటాననంటే, పరిమిత? ఓవర్ల ఫార్మాట్ నుంచి మొత్తం తప్పుకోవాలని మాత్రమే తాను సూచించాన్నాడు. అది కూడా కోహ్లి మంచి కోసమే అలా చెప్పానని ఆయన తెలిపాడు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఎదురైన ప్రశ్నకు స్పందిస్తూ గంగూలీ సమాధానం చెప్పారు. అయితే, 2021లో అనూహ్య పరిణామాల మధ్య విరాట్ కోహ్లి భారత జట్టు కెప్టెన్సీ పదవి నుంచి తప్పుకున్నాడు. తొలుత పరిమిత ఓవర్ల సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్న కోహ్లీ ఆ తర్వాత కెప్టెన్సీ నుం?చి పూర్తిగా తప్పుకున్నాడు. తనకు చెప్పకుండానే వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించారని అప్పట్లో కోహ్లి చేసిన కామెంట్స్ సంచలనం మారాయి. వన్డే కెప్టెన్సీ నుంచి తనను తప్పించడంలో అప్పటి బీసీసీఐ చీఫ్ గంగూలీ కీలక పాత్ర పోషించాడని విరాట్ పరోక్షంగా విమర్శించారు. వన్డే కెప్టెన్సీ నుంచి తప్పిస్తున్నట్లు తనకు ఫోన్ ద్వారా మాత్రమే చెప్పారని విరాట్ కోహ్లీ అసంతృప్తి వ్యక్తం చేశాడు. కాగా, ఆ తర్వాత కూడా ఈ విషయంపై కోహ్లీ- గంగూలీ మధ్య పరోక్ష యుద్ధం కొనసాగింది. వీరిద్దరూ ఒకరికొరకు ఎదురుపడినప్పుడు కూడా మాట్లాడుకోలేదు.. ఐపీఎల్ 2023 సందర్భంగా వీరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కోహ్లీ సారథ్య బాధ్యతల నుంచి దిగిపోయాక రోహిత్ శర్మ టీమిండియా కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అతని సారథ్యంలోనే భారత జట్టు ఇటీవల వన్డే ప్రపంచకప్‌లో ఆఖరి మెట్టుపై బోల్తా పడింది. అప్పటి వరకు అజేయ జట్టుగా ఉన్న టీమిండియా ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలై మూడోసారి వరల్డ్ కప్ గెలిచే సువర్ణావకాశాన్ని టీమిండియా చేజార్చుకుంది.

## ఆకట్టుకుంటున్న నితిన్, సిద్దు జొన్నలగడ్డ ఫన్ ఇంటర్వ్యూ



టాలీవుడ్ యాక్టర్ నితిన్ నటిస్తోన్న తాజా చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్. వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. డిసెంబర్ 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నితిన్, వంశీ అండ్ శ్రీలీల టీం ఇప్పటికే ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా డీజే టిల్లు ఫేం సిద్దు జొన్నలగడ్డతో ఫన్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు నితిన్. ఈ ఇంటర్వ్యూ ప్రోమోను విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఇవాళ ఇంటర్వ్యూ ఫుల్ వీడియోను రిలీజ్ చేయనున్నారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన డేంజర్ పిల్లా, బ్రష్ వేసుకో పాటలతోపాటు టీజర్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. ఈ చిత్రంలో యాంగ్రీ యంగ్ మ్యాన్ డాక్టర్ రాజశేఖర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని నితిన్ హోం బ్యానర్ శ్రేష్ఠ్ మూవీస్‌పై సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇందులో నితిన్ స్మగ్లర్‌గా కనిపించనున్నట్టు సమాచారం. నితిన్ మరోవైపు వెంకీ కుడుముల డైరెక్షన్‌లో ఇప్పటికే ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పై నవీన్ యేర్నేని, వై రవి శంకర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. రీసెంట్‌గా టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ సైన్ చేసిన టీ షర్ట్‌ను నితిన్‌కు బహుమతిగా అందించగా.. నెట్టింట వైరల్ అవుతుందని తెలిసిందే. కామెడీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ ప్రేక్షకులను ఎలా ఇంప్రెస్ చేస్తుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.

## కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ ఇంటికి వెళ్లిన నాని



టాలీవుడ్ మూవీ లవర్స్‌తోపాటు నాని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం హాయ్ నాన్న. శౌర్యువ్ (డెబ్యూ డైరెక్టర్) డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో న్యాచురల్ స్టార్ నాని హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. నాని 30 (ఔజీనితి 30)గా తెరకెక్కుతున్న హాయ్ నాన్న డిసెంబర్ 7న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో నాని అండ్ టీం ఇప్పటికే ప్రమోషన్స్ లో ఫుల్ బిజీగా ఉంది. ఇప్పటికే అభిమానులతో సెషన్‌లో కూడా పాల్గొన్న నాని పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో ప్రమోషనల్ యాక్టివిటీస్‌పై ఫోకస్ పెట్టాడు నాని. ఇందులో భాగంగానే కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ ఇంటికెళ్లాడు. ఈ ఇద్దరూ బ్రేక్ ఫాస్ట్ టైంలో హాయ్ నాన్న సినిమాలతోపాటు పలు విషయాలపై చర్చించారు. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో సాగనున్న ఈ మూవీలో బేబి కియారా ఖన్నా నాని కూతురుగా నటిస్తోంది. ఇప్పటికే హాయ్ నాన్న నుంచి లాంఛ్ చేసిన టైటిల్ గ్లింప్స్, టీజర్, సాంగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ సమయమా సాంగ్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. మ్యూజిక్ లవర్స్‌ను ఫుల్ ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రానికి మలయాళం కంపోజర్, హృదయం ఫేం హేశమ్ అబ్దుల్ వహబ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజేందర్ రెడ్డి తీగల, మూర్తి కేఎస్ తెరకెక్కిస్తున్నారు.


## యష్ అభిమానులకు గుడ్‌న్యూస్

**ఆ రోజు సినిమా టైటిల్ ప్రకటన**



'కేజీఎఫ్' సిరీస్ చిత్రాలతో దేశవ్యాప్తంగా తిరుగులేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్నారు కన్నడ హీరో యష్. 'కేజీఎఫ్-2' తర్వాత ఆయన తదుపరి సినిమా కోసం దేశవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ చేయబోయే సినిమా ఎలా ఉంటుందోనని అందరిలో ఆసక్తి పెరిగింది. 'యష్-19' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా అప్‌డేట్‌ను అందించారు యష్. డిసెంబర్ 8న ఈ సినిమా టైటిల్ ప్రకటన ఉంటుందని తెలిపారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన దర్శకుడి వివరాలను యష్ వెల్లడించనప్పటికీ.. జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వ బాధ్యతలను తీసుకోనున్నారని తెలిసింది. ప్రస్తుతం ఈ సినిమా లొకేషన్ సెర్చ్ కోసం యష్ శ్రీలంకలో పర్యటిస్తున్నట్లు సమాచారం.

## హృతిక్ రోషన్ లుక్ అదుర్స్



హృతిక్ రోషన్ తాజాగా నటిస్తున్న చిత్రం ఫైటర్ .. వన్ ఆఫ్ ది మోస్ట్ అవైటెడ్ సినిమాగా ఎన్నో అంచనాలు ఉన్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎదురు చూస్తున్నారు. సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో అనిల్ కపూర్, దీపికా పదుకొనే ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా వయాకామ్ 18 స్టూడియోస్-మార్‌ఫ్లిక్స్ పిక్చర్స్ సంయుక్త నిర్మిస్తుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి హృతిక్ లుక్‌ను, క్యారెక్టర్ డిటెయిల్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. హాలీవుడ్ చిత్రం టాప్ గన్ తరహాలో మన దేశం నుంచి మొట్టమొదటి సారిగా ఎవియేషన్ జానర్‌లో రూపొందుతున్న ఈసినిమాలో ఆయన ఎయిర్ డ్రాగన్స్ విభాగంలో స్క్వాడ్రన్ లీడర్ షంషేర్ పఠానియా (పాటీ)గా అనే స్క్వాడ్రన్ పైలట్ పాత్రలో కనిపించబోతున్నాడు.

## ఐపీఎల్ లో రూ.10 కోట్లకు పైగా ధర పలికే స్టార్ ప్లేయర్స్





ఇండియన్ ప్రీమియర్ లీగ్-17 కోసం ఈ నెల 19వ తేదీన ఆక్షన్ జరగనుంది. అయితే, ఈ వేలంలో కొత్త రికార్డులు బద్దలయ్యే ఛాన్స్ కనిపిస్తుంది. అన్ని ఫ్రాంచైజీలు ఇప్పటికే తమ ఆటగాళ్లను విడుదల, రిటైన్ చేసుకున్న వారి జాబితాను పంపించాయి. రాబోయే 2024 సీజన్ లో ఇరు జట్లకు రూ.100 కోట్ల పారితోషికం అందనుంది. ఇక, రాబోయే వేలంలో రూ.10 కోట్లకు పైగా దక్కించుకునే ఐదుగురు విదేశీ స్టార్ ఆటగాళ్లు వీరే.. అయితే, ఈ ఏడాది జరిగిన ప్రపంచకప్ లో ఆస్ట్రేలియా కప్ సాధించడంలో ట్రావిస్ హెడ్ కీలక పాత్ర పోషించాడు. అతడి ధనాధన్ ఇన్నింగ్స్ తో హెడ్ ను దక్కించుకునేందుకు పలు జట్లు పోటీ పడే అవకాశం ఉంది. ఈ సీజన్ ఐపీఎల్ వేలంలో సన్ రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, కోల్ కతా నైట్ రైడర్స్ జట్లు ట్రావిస్ హెడ్ ను దక్కించుకోవాలని చూస్తున్నాయి. ఇక, ప్రపంచకప్ లో న్యూజిలాండ్ తరపున అత్యుత్తమ ప్రదర్శన చేసిన రచిన్ రవీంద్రను సైతం దక్కించుకునేందుకు ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టి పెట్టాయి. రచిన్ బాగా బౌలింగ్ కూడా చేస్తుండటంతో అతడి కోసం ఫ్రాంచైజీలు పోటీ పడే ఛాన్స్ ఉంది. ఇక, మిచెల్ స్టార్క్ చాలా కాలం తర్వాత మళ్లీ ఐపీఎల్ లో వేలానికి వస్తున్నాడు. స్టార్క్ చివరి సారిగా 2015లో ఆర్సీబీ తరపున ఆడాడు. అదే ఫ్రాంచైజీ నుంచి స్టార్క్ కు ఎక్కువ బిడ్లు వచ్చే ఛాన్స్ ఉంది. బెంగళూరు ఫ్రాంఛైజీ ఈ అనుభవజ్ఞుడైన బౌలర్ కోసం పోటీ పడే ఛాన్స్ కూడా ఉంది. మరో వైపు జోఫ్రా ఆర్చర్ ను ముంబై ఇండియన్స్ వదులుకోవడంతో స్టార్క్ ను దక్కించుకోవడానిక ట్రై చేస్తుంది. అలాగే, వరల్డ్ కప్ లో సౌతాఫ్రికా తరపున అద్భుతంగా రాణించి 20 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్షించిన ఈ స్టార్ బౌలర్ డిసెంబర్ 19న దుబాయ్ లో జరిగే వేలంలో మోస్ట్ వాంటెడ్ పేసర్ గా బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. అలాగే, న్యూజిలాండ్ కు చెందిన మరో స్టార్ ప్లేయర్ డారిల్ మిచెల్ సాలిడ్ ను సైతం దక్కించుకోవడానికి పలు ఫ్రాంఛైజీలు పోటీ పడుతున్నాయి. అతని బ్యాటింగ్ పవర్ తో ధనాధన్ ఇన్నింగ్స్ తో రెచ్చిపోతాడు. దీంతో పాటు మిచెల్ బౌలింగ్ కూడా చేస్తాడు.. ఫీల్డింగ్ కూడా అద్భుతంగా చేస్తుండటంతో అతడ్ని దక్కించుకునేందుకు పోటీ గట్టిగానే ఉంటుంది.

## 'హరోం హర' నా మలుపు తిప్పింది



మామామశ్చీంద్ర తర్వాత సుధీర్ బాబు నటిస్తున్న చిత్రం 'హరోం హర'. పాన్ ఇండియాగా తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్ ఇటీవల విడుదల అవగా ప్రేక్షకుల నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. 7 రోజుల్లోనే 10 మిలియన్ వ్యూస్ సాధించి యూట్యూబ్?లో ట్రెండింగ్‌లో నిలిచి సుధీర్‌బాబు ఈసారి తప్పనిసరిగా భారీ హిట్ కొడుతాడనే నమ్మకాన్ని ఇచ్చింది. ఈక్రమంలో టీజర్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించి మీడియాతో చిట్‌చాట్ చేశారు. శ్రీసుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ పతాకంపై సుమంత్ నాయుడు నిర్మిస్తున్న ఈ సినిమాను గతంలో 'సెహరి' అనే చిత్రాన్ని డైరెక్ట్ చేసిన జ్ఞానసాగర్ దర్శకత్వం వహిస్తున్నారు. 'రెడ్, నేల టికెట్టు' సినిమాల్లో కథానాయికగా చేసిన మాళవిక శర్మ ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్నది. ఈ సందర్భంగా మీడియాతో సుధీర్‌బాబు మాట్లాడుతూ 'బడ్జెట్ విషయంలో ఎక్కడా తగ్గకుండా నిర్మాతలు ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారని, డైరెక్టర్ నన్ను సరికొత్తగా ప్రజెంట్ చేశాడని, నా నట విశ్వరూపం చూస్తారని అన్నారు.

## నేనలా మాట్లాడలేదు : కృతి సనన్



జాతీయ పురస్కార గ్రహీత కృతి సనన్ ట్రేడింగ్ మాధ్యమాలను సపోర్ట్ చేస్తున్నారంటూ ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే! బాలీవుడ్ టాక్‌షో కాఫీ విత కరణ్‌లో ఆమె ట్రేడింగ్ మాధ్యమాలను ప్రోత్సహించారని పలు కథనాలు వచ్చాయి. దీనిపై వివరణ ఇస్తూ కృతి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. 'కొన్ని మీడియా సంస్థలు నేను మాట్లాడని వాటిని ప్రచారం చేశాయి. ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లతో నాకు అనుబంధం ఉందని రాశారు. అవన్నీ పూర్తిగా అవాస్తవం. నేను ఈ అంశంపై ఎప్పుడూ మాట్లాడలేదు. ఇలాంటి తప్పుడు కథనాలు, నివేదికలపై నేను చట్టపరమైన చర్యలు తీసుకున్నాను. లీగల్ నోటీసులు జారీ చేశాను. ఇలాంటి తప్పుడు రిపోర్టుల పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని కోరుకుంటున్నాను' అంటూ ఇనస్టా స్టోరీలో పోస్ట్ చేశారు. మిమి చిత్రం తన నటనకుగానూ ఉత్తమ నటిగా ఈ ఏడాది జాతీయ అవార్డును అందుకున్న కృతిసనన. ఇటీవల 'గణపథ్: ఎ హీరో ఈజ్ బోర్న్'తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో మూడు సినిమాల్లో నటిస్తున్నారు. అలాగే 'దో పత్తి' అనే చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

prajamantalau daily pages (06-12)_times of varha main (13-2).qxd 12/6/2023 6:39 AM Page 7



## విరాట్ కోహ్లీల రికార్డులపై కన్నేశాడు



టీమిండియా 360 డిగ్రీ ప్లేయర్‌గా పేరుగాంచిన సూర్య కుమార్ యాదవ్.. ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో ఉన్నాడు. అలాగే, టీ20 ఫార్మాట్‌లో సరికొత్త రికార్డులు నెలకొల్పే దిశగా దూసుకపోతున్నాడు. టీమిండియా తాజాగా సౌతాఫ్రికా టూర్‌కి సిద్ధమైంది. ఈ క్రమంలో పాకిస్థాన్‌కు చెందిన మహ్మద్ రిజ్వాన్, విరాట్ కోహ్లీల రికార్డులపై కన్నేశాడు. టీ20 క్రికెట్‌లో మెరుపు బ్యాటింగ్‌ను ప్రదర్శిస్తున్న సూర్యకుమార్ యాదవ్.. ఇప్పుడు రికార్డు హోల్డర్ విరాట్ కోహ్లీ ప్రత్యేక లిస్ట్‌లో చేరేందుకు సిద్ధమయ్యాడు. అంటే టీ20 క్రికెట్‌లో భారత్ తరపున అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన రికార్డు కింగ్ కోహ్లీ పేరిట ఉంది. విరాట్ కోహ్లీ 56 టీ20 ఇన్నింగ్స్‌ల ద్వారా 2000 పరుగులు పూర్తి చేసి రికార్డు సృష్టించాడు. ఈ రికార్డును సమం చేయడానికి సూర్యకుమార్ యాదవ్‌కు ఇప్పుడు 15 పరుగులు మాత్రమే కావాలి. సూర్య ఇప్పటికే 55 టీ20 ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 1985 పరుగులు చేశాడు. క్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టీ20 మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ 15 పరుగులు చేస్తే, భారత్ తరపున అత్యంత వేగవంతమైన టీ20 క్రికెట్‌లో 2000 పరుగులు చేసి విరాట్ కోహ్లీ రికార్డును సమం చేయవచ్చు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన ఆటగాడిగా పాక్ ఆటగాడు బాబర్ ఆజం ప్రపంచ రికార్డు సృష్టించాడు. బాబర్ కేవలం 52 టీ20 ఇన్నింగ్స్‌ల్లోనే మొత్తం 2 వేల పరుగులు చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. అలాగే 52 టీ20 ఇన్నింగ్స్‌ల ద్వారా 2000 పరుగులు పూర్తి చేసిన పాకిస్థాన్ ఆటగాడు మహ్మద్ రిజ్వాన్ 2వ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ మూడో స్థానంలో ఉన్నాడు. కింగ్ కోహ్లీ టీ20 క్రికెట్‌లో 56 ఇన్నింగ్స్‌ల ద్వారా 2000 పరుగులు చేశాడు.

## ఐపీఎల్ ఆడొద్దంటూ స్టార్ ప్లేయర్‌కు నోటీసులిచ్చిన ఇంగ్లండ్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 17 వేలం కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 19న దుబాయ్‌లో జరగనున్న వేలం ప్రక్రియ కోసం 1166 మంది ఆటగాళ్లు ఇప్పటికే రిజిస్టర్ చేసుకున్నారు. అయితే, ఈ జాబితాలో ఇంగ్లండ్ ప్రముఖ పేసర్ జోఫ్రా ఆర్చర్ పేరు కనిపించలేదు. జోఫ్రా గత సీజన్‌లో ముంబై ఇండియన్స్ తరపున ఆడాడు. ఐపీఎల్ 2022 వేలంలో, ఆర్చర్ ఆర్చర్‌ను ముంబై ఫ్రాంచైజీ రూ. 8 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, గాయం కారణంగా అతను ఐపీఎల్ సీజన్ 15 ఆడలేదు. ఫిట్‌నెస్ సమస్య కారణంగా, అతను సీజన్ 16లో కేవలం 5 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు.ఈ కారణంగా, జోఫ్రా ఆర్చర్‌ను ఈ వేలానికి ముందు ముంబై ఇండియన్స్ విడుదల చేసింది. అయితే వేలంలో కనిపిస్తాడని చెప్పుకొచ్చారు. ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు సూచనల మేరకు జోఫ్రా ఆర్చర్ ఐపీఎల్ నుంచి వైదొలిగాడు. జోఫ్రా ఆర్చర్ గత ఏడాది కాలంగా ఇంగ్లండ్ తరపున ఎలాంటి అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడలేదు. గాయం నుంచి కోలుకుంటున్న ఆర్చర్, ఇప్పుడు తన పనిభారాన్ని నిర్వహించడానికి %ఖూా% నుంచి వైదొలగాలని %జుజదీ% కోరింది. అంటే, ఐపీఎల్ ముగిసిన తర్వాత ఇక్కడ టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఇందుకోసం ఆర్చర్ ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించాలని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు నిర్ణయించింది. అందుకే ఈసారి ఐపీఎల్ ఆడవద్దని జోఫ్రాకు సూచించింది. జోఫ్రా ఆర్చర్‌ను ముంబై ఇండియన్స్ 8 కోట్ల రూపాయలకు %ఖూా% 2022లో చేర్చుకుంది. ఇంగ్లండ్ క్రికెట్ తీసుకున్న ఈ నిర్ణయం తర్వాత జోఫ్రా ఆర్చర్ ఐపీఎల్ ఆడాలనుకున్నా ఆడలేడు. నిబంధనల ప్రకారం, ఓవర్సీస్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌లో ఆడేందుకు ప్రతి క్రీడాకారుడికి బోర్డు నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (%చీూజ%) అవసరం. కాబట్టి ఆర్చర్ ఐపీఎల్ ఆడలేడు. కాగా, టీ20 క్రికెట్‌లో ఇంగ్లండ్‌కు జోఫ్రా ఆర్చర్ ముఖ్యమైన ఆటగాడిగా మారబోతున్నాడు. గాయం కారణంగా ఆర్చర్ ఈ ఏడాది వన్డే ప్రపంచకప్ ఆడలేకపోయాడు. దీంతో ఇంగ్లండ్ భారీ నష్టాన్ని చవిచూసింది. ఈ విధంగా త్వరలో జరగనున్న టీ-20 ప్రపంచకప్ నేపథ్యంలో ఇంగ్లండ్ 'నో ఐపీఎల్' అనే ప్రచారాన్ని అమల్లోకి తెచ్చింది. హ్యారీ బ్రూక్‌తో పాటు ఆదిల్ రషీద్, క్రిస్ వోక్స్ సహా 34 మంది ఆటగాళు ఐపీఎల్ వేలానికి రిజిస్టర్ చేసుకున్నారు.

## కాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### కారు లోయలో పడి ఏడుగురు దుర్మరణం

**శ్రీనగర్,డిసెంబర్5:** జమ్మూ కశ్మీర్‌లోని గాందర్‌బల్ జిల్లా శ్రీనగర్-లెహ్ జాతీయ రహదారిపై మంగళవారం ఘోర ప్రమాదం జరిగింది. జోజిలా పాస్ వద్ద కారు లోయలో పడి ఏడుగురు టూరిస్టులు దుర్మరణం పాల్యయారు. సమాచారం తెలిసిన వెంటనే సోనామార్గ్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ంఘటన వివరాల ప్రకారం, ప్రమాద సమయంలో కారులో ఏడుగురు టూరిస్టులు, డ్రైవర్ ఉన్నారు. రోడ్డుపై దట్టమైన మంచు ఉండటంతో కారు స్కిడ్ అయి లోయలోకి పడినట్టు చెబుతున్నారు. మృతులంతా కేరళకు చెందిన వారిగా తెలుస్తోంది. తీవ్రంగా గాయపడిన కారు డ్రైవర్‌ను అజాద్ అహ్మద్ అవాన్‌గా గుర్తించారు. అతని పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో స్కిమ్స్‌కు తరలిస్తున్నారు. గత నెలలో కూడా జమ్మూకశ్మీర్‌లోని దోడా సమీపంలో ఒక బస్సు లోయలో పడి 36 మంది దుర్మరణం పాలయ్యారు.

# డికాక్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ ట్రేడ్ చేసుకోనుందా?

ఐపీఎల్-2024 సీజన్ వేలానికి ముందు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ట్రేడింగ్ సంచలనంగా మారింది. గుజరాత్ టైటాన్స్? జట్టు కెప్టెన్ గా ఉన్న హార్దిక్ పాండ్యాను రూ.15 కోట్లకు ట్రేడింగ్ ద్వారా ముంబై ఇండియన్స్ దక్కించుకుంది. ఇప్పుడు తాజాగా మరో స్టార్ ప్లేయర్ ఫ్రాంచైజీ మారనున్నట్లు సమాచారం. దక్షిణాఫ్రికా వికెట్ కీపర్ బ్యాటర్, లక్నో సూపర్ జెయింట్స్ స్టార్ ఓపెనర్ క్వింటన్ డికాక్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ ట్రేడ్ చేసుకోనున్నట్లు పలు రిపోర్టులు వెల్లడించాయి. అయితే, డికాక్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల ముగిసిన వన్డే ప్రపంచకప్ లో బ్యాటింగ్ లో దుమ్మురేపాడు. గత కొన్ని సీజన్ల నుంచి ఎస్ఆర్‌హెచ్‌కు సరైన ఓపెనింగ్ జోడి లేకపోవడంతో డికాక్‌ను దక్కించుకోవాలని సన్ రైజర్స్ చూస్తుంది. ఇప్పటికే లక్నోతో పాటు డికాక్‌తో కూడా ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం సంప్రదింపులు చేసినట్లు టాక్. కాగా ఐపీఎల్-2023 మినీ వేలంలో డికాక్‌ను రూ. 6.75 కోట్లకు లక్నో దక్కించుకుంది. ఐపీఎల్-2024 సీజన్‌కు కూడా అతడినికి లక్నో రిటైన్ చేసుకుంది. ఇప్పటి వరకు 96 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన డికాక్.. 2907 రన్స్ చేశాడు. టెస్టు, వన్డేలకు రిటైర్మెంట్ ఇచ్చిన డికాక్.. కేవలం టీ20ల్లో మాత్రమే ఆడుతున్నాడు. కాగా ఐపీఎల్-2024కు సంబంధిచిన వేలం పాట డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా జరుగబోతుంది.



## ఆ ముగ్గురే సన్‌రైజర్స్ టార్గెట్..

క్రికెట్ ఫ్యాన్స్ అందరూ కూడా ఐపీఎల్ 2024 వేలంపైనే దృష్టి పెట్టారు. డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా ఈ మినీ వేలం జరగనుండగా.. ఇందుకోసం బీసీసీఐ ఏర్పాట్లు వేగంగా చేస్తోంది. ఇక 1166 మంది ప్లేయర్లు తమ పేర్లను వేలంలో రిజిస్టర్ చేసుకున్నారు. అలాగే ఇందులో నుంచి 77 మంది ప్లేయర్స్‌ను ఫ్రాంచైజీలు కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. సన్‌రైజర్స్ జట్టు ఈసారి వేలంలో ముగ్గురు కీ ప్లేయర్స్‌ను కొనుగోలు చేయడమే టార్గెట్‌గా పెట్టుకుంది. ఒకవేళ అదే జరిగితే సన్‌రైజర్స్ హైదరాబాద్ పవర్‌ఫుల్ జట్టు కావడం పక్కా. 2023 ఐపీఎల్‌లో పేలవ ప్రదర్శన కనబరిచిన సన్‌రైజర్స్.. ఆ ఏడాది అత్యధిక డబ్బులతో కొనుగోలు చేసిన పలువురు ప్లేయర్స్‌ను విడిచిపెట్టింది. ఈ క్రమంలోనే జట్టులో 6 స్థానాలు మిగిలున్నాయి. ఇందులో విదేశీ ప్లేయర్స్ కోసం 3 స్థానాలు ఉండగా.. ఆ స్లాట్స్ కోసం ముగ్గురిపై టార్గెట్ పెట్టుకుంది కావ్య పాప, సన్‌రైజర్స్ యాజమాన్యం. కోట్లైనా సరే.. తగ్గేదేలే అంటూ కాసుల వర్షం కురిపించేందుకు హైదరాబాద్ సిద్దమైంది. వన్డే ప్రపంచకప్‌లో 3 శతకాలతో రెచ్చిపోయిన రచిన్ రవీంద్ర.. అటు బ్యాట్స్‌మెన్‌గా.. ఇటు బౌలర్‌గా రెండు బాధ్యతలు చేయగలడు. ఆల్‌రౌండర్ పాత్రకు సరిగ్గా సరిపోతాడు. దీంతో సన్‌రైజర్స్ రచిన్‌పై కన్నేసింది. ట్రావిస్ హెడ్ విధ్వంసకర ఓపెనర్ మాత్రమే కాదు.. మ్యాచ్‌ను ఈజీగా మలుపు తిప్పగలడు. వరల్డ్‌కప్ ఫైనల్‌లో భారత్‌పై అద్భుత సెంచరీ చేసిన విషయం తెలిసిందే. శ్రీలంకన్ మిస్టరీ స్పిన్నర్ వానిందు హసరంగా కోసం కూడా సన్‌రైజర్స్ పోటీ పడుతోంది. జట్టుకు లెగ్ స్పిన్నర్ సమస్య ఉండటంతో.. కచ్చితంగా వేలంలో కాసులు కురిపించడం ఖాయం.

# మిచౌంగ్ తుఫాన్ ప్రభావం

### పలు జిల్లాల్లో భారీ వర్షాలకు ఛాన్స్

### అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరిక

**హైదరాబాద్,డిసెంబర్5:** మిచౌంగ్ తుఫాను తీరం దాటి ముంచుకొస్తున్న తరుణంలో.. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలంగాణకు హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా.. మంగళ, బుధవారాల్లో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడే వీలుందని.. జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, జనగామ, నల్గొండ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని వెల్లడించింది. నేపథ్యంలోనే.. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రెండు జిల్లాలకు ఒక్కోటి చొప్పున ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని పంపాలని పేర్కొంది. మంగళ, బుధవారాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. భద్రాద్రి, ములుగు జిల్లాలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నాం. ఇప్పటికే నిండిన చెరువులకు గండ్లు పడకుండా వెంటనే చర్యలు చేపట్టాలి. లోతట్టు ప్రాంతాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర విపత్తు నిర్వహణశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా భారీ ఆయా జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. నీటిపారుదల, విపత్తు నిర్వహణ, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ శాఖలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఇదే సమయంలో సీఎల్పీ నేత రేవంత్ రెడ్డి కూడా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో మిచౌంగ్ తుఫాను



ప్రభావంపై ఐఎండీ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో.. అధికారులు వెంటనే అలర్ట్ అవ్వాలన్నారు. వరి ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని.. ఏజెన్సీ, లోతట్టు ప్రాంతాల్లో జన జీవనానికి ఇబ్బంది కలుగకుండా చూడాలని.. అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

# ఆర్టీసీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం

### ఒకే గొడుకు కిందకు అన్ని సేవలు

### నల్సాప్ట్ సంస్థతో ఆర్టీసీ ఒప్పందం

**హైదరాబాద్,డిసెంబర్5:** ప్రయాణీకులకు మెరుగైన, సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు గాను టీఎస్ఆర్టీసీ తాజాగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతమున్న అత్యాధునిక సాంకేతికను వినియోగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ ప్రాజెక్ట్ అమలుతో ఆధునికీకరణ వైపు దిశగా ముందడుగు వేసింది. డిజిటలైజేషన్ ఆవశ్యకతను గుర్తించి, ఈఆర్పీ ప్రాజెక్టులో భాగంగా సెంట్రలైజ్డ్ ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అందుకు నల్సాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో సంస్థతో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం హైదరాబాద్ బస్ భవన్‌లో సంస్థ ఉన్నతాధికారులతో కలిసి.. టీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. సందర్భంగా వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. టీఎస్ఆర్టీసీ సంస్థ సేవలను ఒకే గొడుగు కిందికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈఆర్పీ ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు వెల్లడించారు పది నెలల వ్యవధిలో ఈ ప్రాజెక్టుని అమల్లోకి తెచ్చాం. సమర్థవంతమైన ఆదాయ నిర్వహణ, వ్యయ నియంత్రణ కోసం సకాలంలో చర్యలకు సీఐఎస్ ప్రాజెక్ట్ దోహదపడుతోంది. అలాగే.. కేంద్రీకృత సమగ్ర డేటా లభ్యత, భద్రతతో పాటు మానవశక్తి వినియోగాన్ని అందిస్తుంది. అంతేకాదు.. ఆపరేషన్లపై కేంద్రీకృతం చేయడం, మార్గాలను క్రమబద్ధీకరించడం, ఇంధన నిర్వహణ, వ్యక్తిగత స్టోర్‌లు, వర్క్‌షాపులు, ఆదాయ నిర్వహణ, పే రోల్ వంటి కార్యకలాపాల నిర్వహణలో.. రాష్ట్రంలోని అన్ని డిపోలు, జోన్లతో పాటు ప్రధాన కార్యాలయం లోని వివిధ విభాగాలన్నింటినీ ఈఆర్‌పీ ఏకీకృతం చేస్తోంది. ఈ సేవల్ని వినియోగించుకోవడంలో దేశంలోని ఆర్టీసీల్లో టీఎస్ఆర్టీసీ మొదటిది. భవిష్యత్తు అవసరాలకు



అనుగుణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేశామని చెప్పుకొచ్చారు. నల్సాఫ్ట్ సీఈఓ నల్లూరి వెంకట్ మాట్లాడుతూ.. మెరుగైన సేవల్ని అందించేందుకు టీఎస్ఆర్టీసీతో భాగస్వామ్యం కావడం తమకు సంతోషంగా ఉందన్నారు. సమష్టి కృషి, అంకితభావంతో పని చేసి.. నిర్దేశించిన కాలానికే పూర్తి చేయగలిగామని చెప్పారు. ఆధునిక సాంకేతితను అందిపుచ్చుకోవడంలో టీఎస్ఆర్టీసీ ముందంజలో ఉందన్న ఆయన.. ఈ ప్రాజెక్టుని సకాలంలో పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావడంలో సహకరించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా.. 9 వేలకు పైగా బస్సులు, 50 వేల మంది ఉద్యోగులు కలిసిన టీఎస్ఆర్టీసీ ప్రతిరోజూ 35 లక్షల కిలోమీటర్ల నడుపుతూ సుమారు 45 లక్షల మంది ప్రయాణికులకు రవాణా సేవలు అందిస్తోంది. ఇంత విస్తృత నెట్వర్క్ కలిగి ఉన్న సంస్థ.. తాజా నిర్ణయంతో అన్ని సేవలను ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చింది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com